



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 80 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శుక్రవారం 29 నవంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## అలా చేస్తే నేరం కాదు



**వివాహేతర సంబంధాలపై సుప్రీం తీర్పు..!**

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** పెళ్లైనా మరొకరితో ఇష్టపూర్వకంగా శృంగారంలో పాల్గొంటే తప్పు కాదని సుప్రీం కోర్టు మరోసారి స్పష్టం చేసింది. వివాహేతర

మిగతా 2

## పార్లమెంటులోకి ప్రియాంక


**రాజకీయ నిపుణుల విశ్లేషణలు ఇలా..**



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కొన్ని దశాబ్దాలుగా గాంధీ కుటుంబం నుంచి ఎంపీలుగా గెలుస్తూనే ఉన్నారు. అదే ఫ్యామిలీ నుంచి దేశానికి ప్రధానులు సైతం అయ్యారు. అయితే


మిగతా 2

## ఢిల్లీలోని బాంబు పేలుడు



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** సరిగ్గా నెల రోజుల క్రితం దేశరాజధాని ఢిల్లీలోని రోహిణీ ప్రాంతంలోని సీఆర్పీఎఫ్ పాఠశాల ఎదుట పేలుడు సంభవించిన సంగతి తెలిసిందే. పేలుడు ధాటికి ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించడంతో

మిగతా 2



# టీడీపీకి గవర్నర్ పదవి

## రేసులో - చంద్రబాబు ఛాయిస్..!!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** టీడీపీ ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉంది. ఏపీ విషయంలోనూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం గతం కంటే భిన్నంగా వ్యవహరిస్తోంది. ఏపీ వినతులకు సానుకూలంగా స్పందిస్తోంది. అమరావతి, పోలవరం విషయంలో పూర్తిగా సహకరిస్తోంది. ఇప్పుడు టీడీపీకి తాజాగా బీజేపీ ముఖ్య నాయకత్వం నుంచి గవర్నర్ పదవి పైన ఆఫర్ వచ్చింది. దీంతో, ముగ్గురు నేతలు ప్రధానంగా ఈ పదవి కోసం పోటీలో ఉన్నారు. కాగా, టీడీపీ నుంచి ఇప్పుడు ఈ పదవి కోసం చంద్రబాబు ఎవరి పేరు ఎంపిక చేస్తారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

**ఛాన్స్ దక్కేదెవరికి :** టీడీపీ నుంచి గవర్నర్ అయ్యే అవకాశం దక్కేదెవరికి. ఇప్పుడు పార్టీలో ఈ అంశం ప్రధాన చర్చగా మారుతోంది. కేంద్రం కొత్త గవర్నర్ల నియామకం పైన కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా టీడీపీ నుంచి

మిగతా 2

### ఏపీలో ఎమ్మెల్యేలు కాదు

## కార్పొరేటర్లే సర్వస్వం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో టీడీపీకి కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు దక్కకపోయినా.. కార్పొరేటర్లు అయితే దక్కారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో టీడీపీకి కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు దక్కకపోయినా.. కార్పొరేటర్లు అయితే దక్కారు. 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ పోటీకి దూరంగా జరిగింది. దీనికి కారణం అప్ప ట్లో వైసీపీ సర్కారు నిర్బంధాలు, నామినేషన్లు కూడా వేయనివ్వని పరిస్థితి నెలకొంది. అయితే.. కొన్నిజిల్లాల్లో మాత్రం టీడీపీ తరపున నాయకులు స్వతంత్రంగానే పోటీ చేశారు. గెలిచారు కూడా. సంఖ్య బలం తక్కువగానే ఉన్నా.. పార్టీ తరపున వారు విజయం దక్కించుకున్నారు. అయితే.. నిన్న మొన్నటి వరకు కార్పొరేటర్ల పరిస్థితి ఎలా ఉన్నా.. ఇప్పుడు పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. టీడీపీ కార్పొరేటర్లు.. తమ రూపం మార్చుకున్నారన్నది పెద్ద ఎత్తున వస్తున్న విమర్శ. కొన్ని కొన్ని జిల్లాల్లో ఎమ్మెల్యేలకు వీరు రైట్‌హ్యాండ్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. ఇది తప్పుకాదు.మళ్లీ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేల మద్దతు అవసరం కాబట్టి వారు ఎమ్మెల్యేలకు దన్నుగా వ్యవహరించడాన్ని తప్పు పట్టలేం. కానీ, ఇక్కడే ఎమ్మెల్యేలకు వారు చేస్తున్న సేవలు- వివాదం అవుతున్నాయి. ఇసుక,

మిగతా 2

## సీనియర్లకు సెలవేనా ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** టీడీపీలో సీనియర్లు ఎంతో మంది ఉన్నారు. 1982లో తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ స్థాపించినపుడు పాతికేళ్ల వయసులో ఉన్న వారు ఎంతో మంది పార్టీలో చేరారు. ఆ తరువాత వారే ఎమ్మెల్యేలుగా మంత్రులుగా ఎంపీలుగా కేంద్ర మంత్రులుగా పనిచేసి ఎంతో సేవలను అందించారు. ఇపుడు చూస్తే టీడీపీకి 43 ఏళ్ళ వయసు వస్తోంది. ఆ పార్టీతో పాటే రాజకీయంగా పుట్టిన వారంతా సీనియర్

మిగతా 2

### అదానీ వ్యవహారంపై జగన్

## స్ట్రాంగ్ రియాక్షన్

**మీడియా సంస్థలకు డెడ్ లైన్!**



**అమరావతి, సిటీజన్ టైమ్స్ న్యూస్ :** సోలార్ విద్యుత్ వ్యవహారంలో వైఎస్ జగన్ కు అదానీ సంస్థలు లంచం ఇచ్చాయని.. ఈ విషయాన్ని అమెరికా దర్యాప్తు సంస్థలు ధృవీకరించాయంటూ మీడియాలో కథనాలు, వాటికి సోషల్ మీడియాలో కామెంట్లు తీవ్ర వైరల్ అవుతున్న వేళ... ఈ విషయంపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పందించారు. ఈ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. అవును... అదానీపై అమెరికాలో కేసు నమోదైన నేపథ్యంలో జగన్ పేరుపై ఒక వర్గం మీడియాలో తీవ్ర ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. జగన్ కు అదానీ గ్రూప్ 1,700 కోట్ల రూపాయలు లంచం ఇచ్చారంటూ తీవ్ర ప్రచారం జరిగింది! ఇక... అదిగో తోక అంటే ఇదిగో పులి అన్నట్లుగా సోషల్ మీడియాలోనూ పుంకాను పుంకాలుగా పోస్టులు వెలిశాయి. ఈ వ్యవహారంపై

మిగతా 2

### అన్న కోసం

## డిప్యూటీ సీఎం యత్నం

**రాజ్యసభకు నాగబాబు?**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజ్యసభలో జనసేన ప్రాతినిధ్యం కోసం ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో బీజేపీ పెద్దలను కలిసి విన్నవించినట్టు తెలిసింది. రాష్ట్రంలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాల్లో తమకు ఒకటి కేటాయించాలని ఆయన కోరినట్లు సమాచారం. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఈ విషయాన్ని కేంద్ర పెద్దల వద్ద ఆయన ప్రస్తావించినట్లు తెలిసింది. పవన్ చర్చలు ఫలిస్తే ఆయన అన్న, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు పెద్దల సభలో అడుగు పెట్టడం నల్లేరుపై నడకేకానుంది. జనసేన ఆవిర్భావం నుంచి నాగబాబు పార్టీ కోసం పని చేస్తున్నారు. ప్రస్తుతం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయాలని నిర్ణయించు

మిగతా 2



## వాలంటీర్లకు నో ఛాన్స్ !


**ప్రభుత్వ తాజా నిర్ణయంతో..!! యాప్ లో తొలిగింపు**

**అమరావతి, అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వాలంటీర్ల అంశం పై ప్రభుత్వం క్రమేణా స్పష్టత ఇస్తోంది. వాలంటీర్ల వ్యవస్థ అసలు మనుగడలో లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఎన్నికల వాలంటీర్లను కొనసాగిసామని.. వేతనం రూ 10 వేలు ఇస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారు. అయితే, ఇప్పుడు వాలంటీర్లను కొనసాగించే అంశం లో రోజు రోజుకీ సందేహాలు పెరిగిపోతున్నాయి. సచివాలయాల శాఖ తాజా నిర్ణయంతో వాలంటీర్లను కొనసాగించే ఉద్దేశంతో ప్రభుత్వం ఉందా లేదా అనే చర్చ మొదలైంది.

**యాప్‌లో తొలిగింపు :** ఏపీ ప్రభుత్వం వాలంటీర్ల విషయంలో ఇస్తున్న సంకేతాలు వారికి ప్రతికూలంగా ఉన్నాయి. అదే సమయంలో ఇక వాలంటీర్ల వ్యవస్థ ఉండదనే విషయాన్ని తేల్చి చెప్పటం లేదు. కానీ, ఇప్పట్లో

మిగతా 2

## ఏపీలో వ్యవస్థలు- అవస్థలు




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో వ్యవస్థలు.. అవస్థలుగా మారాయి. ఈ మాట ఎవరో చెప్పిందికాదు.. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వ్యాఖ్యానిస్తున్న మాట. ఏ వ్యవస్థను నమ్మాలో కూడా తెలియడం లేదని ఆయనే చెబుతున్నారు. గత వైసీపీ హయాంలో వ్యవస్థలు భ్రష్టు పట్టాయని, వాటిని సరిచేస్తున్నామని ఆయన చెబుతు న్నారు. అయితే.. దీనిపై ప్రజాస్వామ్య వాదులు ... ఆవేదన వ్యక్తం ... చేస్తున్నారు. సీఐడీ విషయం ఇప్పుడు సర్వత్రా ఆసక్తి రేపుతోంది. వివాదానికి కూడా దారితీసింది. తాజాగా మాజీ ఎంపీ, ప్రస్తుత ఉపసభాపతి కె. రఘురామకృష్ణ రాజు వ్యవహారంలో పోలీసులు దూకుడు ... ప్రదర్శిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన ఎంపీగా ఉన్నప్పుడు..అరెస్టు చేసి కస్టడీలో ఇబ్బందులు పెట్టిన మాజీఏఎస్పీ విజయ్‌పాల్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. ప్రస్తుతం జైలుకు తరలించారు. అయితే.. ఈ విచారణలో పాల్ చెప్పిన వివరాల మేరకు.. సీఐడీ ఏకంగా రఘురామను అంత మొందించేందుకు ప్రయత్నించిందన్నది సంచలనం రేపుతున్న విషయం. ఇది కనుక నిజమే అయితే.. ఒక వ్యవస్థ ఇంతగా దిగజారిపోతుందా? అనేది ప్రశ్న. ఎందుకంటే.. సీఐడీ అనేది ప్రభుత్వంలో కీలక

మిగతా 2

## కాకినాడ కలెక్టర్ సింగం హీరో వలె..!!



## మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేసియా ప్రకటించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



3

# ఎడిటర్ వాయిస్

## చిన్న దేశం-పెద్ద సందేశం

లాటిన్ అమెరికాలోని ఉరుగ్వే అధ్యక్ష, పార్లమెంటు ఎన్నికల్లో అక్కడి వామపక్ష కూటమి 'విశాల వేదిక' (బ్రాడ్ ఫ్రంట్) మరోసారి విజయం సాధించింది. గతంలో 2005 నుంచి 2020 వరకు అధికారంలో ఉన్న ఈ కూటమి ఐదు సంవత్సరాల క్రితం మితవాద శక్తుల చేతిలో ఓటమి పాలైంది. ఈ సారి తిరిగి అధికారానికి వచ్చింది. అక్టోబరు 27న జరిగిన ఎన్నికల్లో నిబంధనల ప్రకారం 50 శాతం పైగా ఓట్లు ఏ అభ్యర్థికీ రాకపోవటంతో తొలి రెండు స్థానాల్లో ఉన్న వారి మధ్య నవంబరు 24న తుది ఎన్నిక జరిగింది. విశాల వేదిక కూటమి అభ్యర్థి, గతంలో చరిత్ర అధ్యాపకుడిగా, మేయర్‌గా పనిచేసిన యమండు ఆర్సి (57) 52.08 శాతం ఓట్లతో గెలిచారు. తొలి రౌండులో 46.12 శాతం తెచ్చుకున్నారు. పార్లమెంటు ఉభయ సభల్లో దిగువ సభ ఛాంబర్‌లో 99 డిప్యూటీల స్థానాలకుగాను ఆర్సి నాయకత్వంలోని కూటమికి 48, ఎగువ సభ సెనెట్‌లోని 30 సీట్లకు గాను 16 వచ్చాయి. తొలి రౌండులో ప్రత్యర్థులుగా ఉన్న రెండు మితవాద పార్టీల అభ్యర్థులు ఇద్దరికీ కలిపినా 45.09 శాతమే రావటంతో తుది పోరులో వామపక్ష అభ్యర్థి విజయం ఖాయంగా కనిపించినప్పటికీ పోటీ తీవ్రంగా మారింది. మీడియా, ఇతర శక్తులు వామపక్ష వ్యతిరేకతను ఎంతగా రెచ్చగొట్టినప్పటికీ విశాల వేదిక విజయాన్ని అడ్డుకోలేకపోయాయి. నూతన ప్రభుత్వం 2025 మార్చి ఒకటవ తేదీన కొలువు తీరనుంది. ఉరుగ్వే నిబంధనల ప్రకారం పార్లమెంటు ఎన్నికలు దామాషా ప్రాతినిధ్య పద్ధతిలో జరుగుతాయి. పార్లమెంటు ఎన్నికల్లో విశాల వేదిక కూటమికి 43.94 శాతం ఓట్లు వచ్చాయి. రద్దయిన సభలో ఉన్న సీట్లతో పోల్చితే దిగువ సభలో 42 నుంచి 48కి, ఎగువ సభలో 13 నుంచి 16కు పెరిగాయి. అధ్యక్ష పదవికి వేసిన ఓటునే ఉపాధ్యక్ష పదవి అభ్యర్థికి కూడా వర్తింపచేస్తారు. ఆ విధంగా కరోలినా కోసె ఎన్నికయ్యారు. పార్లమెంటు దిగువ సభలో ఫ్రంట్‌కు వచ్చిన 48 సీట్లలో కమ్యూనిస్టు పార్టీకి ఐదు, సెనెట్‌లోని 16 సీట్లలో రెండు వచ్చాయి. చిన్న దేశమైనప్పటికీ ఉరుగ్వే ప్రపంచానికి పెద్ద సందేశమిచ్చిందనే చెప్పవచ్చు. ఈ ఏడాది ప్రపంచంలో జరిగిన అనేక ఎన్నికలలో అధికారంలో ఉన్న పార్టీలు ఎక్కువ చోట్ల ఓడిపోయాయి. మితవాద ఫాసిస్టు శక్తులు ముందుకు వచ్చాయి. అయితే ఇక్కడ మితవాదులను ఓడించి జనం వామపక్షానికి పట్టం కట్టారు. గత పాతిక సంవత్సరాలలో ఏ రాజకీయ పక్షం కూడా పది లక్షల ఓట్ల మార్కును దాటలేదు. తొలిసారిగా వామపక్షం ఆ ఘనతను సాధించింది. ఈ కూటమి ఇప్పటికి ఆరుసార్లు ఎన్నికల్లో పోటీ చేసింది. నాలుగు సార్లు అధికారానికి వచ్చింది. గతంలో గెలవని ప్రాంతాలు, నియోజక వర్గాలలో ఈసారి తన పలుకుబడిని పెంచుకుంది. పందొమ్మిది ప్రాంతాలలో (మన జిల్లాల వంటివి) పన్నెండు చోట్ల ప్రథమ స్థానంలో ఉంది. అన్ని చోట్లా దిగువ సభలో ప్రాతినిధ్యం పొందింది. ఈ ఎన్నికల సందర్భంగానే రెండు రాజ్యాంగబద్ధమైన ప్రజాభిప్రాయ సేకరణకు కూడా ఓటింగ్ జరిగింది. లాటిన్ అమెరికాలో అధికారానికి వచ్చిన చోట్ల అధ్యక్ష పదవులు పొందినప్పటికీ పార్లమెంటులో మెజారిటీ లేని కారణంగా అనేక ఆటంకాలను ఎదుర్కొంటున్నాయి. అయితే ఉరుగ్వేలో ఎగువ సభలో మెజారిటీ ఉంది. దిగువ సభలో 99కి గాను 48 ఉన్నాయి. మొత్తం లాటిన్ అమెరికా వామపక్షాలు ఎదుర్కొంటున్న సమస్యలనే ఉరుగ్వేలోని విశాల వేదిక కూడా ఎదుర్కొంటున్నది. గతంలో మూడు సార్లు అధికారానికి వచ్చినప్పటికీ అమల్లో ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థ పునాదులను కొనసాగిస్తూనే కార్మికులు, ఇతర తరగతులకు కొన్ని ఉపశమన, సంక్షేమ చర్యలను అమలు జరిపింది. దాంతో సహజంగానే అసంతృప్తి తలెత్తి గత ఎన్నికల్లో మితవాదులను గెలిపించారు. గత పాలకుల వైఫల్యం తిరిగి వామపక్షాలకు అవకాశమిచ్చింది. అధ్యక్షుడిగా ఎన్నికైన ఆర్సి ఒక పెద్ద జిల్లా గవర్నర్‌గా పనిచేశాడు. రెండవ దఫా ఎన్నికలలో ఓట్ల లెక్కింపు ఇంకా మిగిలి ఉండగానే 49.8 శాతం ఓట్లు పొందిన ఆర్సి విజయం ఖాయంగా తేలటంతో ప్రత్యర్థి అల్వారో డెల్గాడో తన ఓటమిని అంగీకరిస్తూ ప్రకటన చేశాడు. దేశంలో వామపక్ష శక్తులు విజయోత్సవాలను ప్రారంభించాయి. విశాల వేదికలో కమ్యూనిస్టు, సోషలిస్టు, క్రిస్టియన్ డెమోక్రాట్లు భాగస్వాములు కాగా ప్రతిపక్ష రిపబ్లికన్ కూటమిలో నాలుగు పార్టీలు ఉన్నాయి. అవన్నీ కూడా మితవాద భావజాలానికి చెందినవే. లాటిన్ అమెరికాలో ఉన్నంతలో ఉరుగ్వే మెరుగైన స్థితిలో ఉన్నవాటిలో ఒకటి. అయితే పెట్టుబడిదారీ విధానం అనుసరిస్తున్నం దున దానికి ఉండే జబ్బులకు కార్మికవర్గం గురవుతున్నది. వామపక్షాల పదిహేనేళ్ల పాలనలో మెరుగ్గా ఉన్నప్పటికీ కరోనా సమయంలో లాక్‌డౌన్‌లు, ఇతర ఆర్థిక సమస్యలను ఆసరా చేసుకొని ప్రతిపక్షం గత ఎన్నికల్లో లబ్ధి పొందింది. జవాబుదారీ తనంతో కూడిన స్వేచ్ఛను ఇస్తామని, జనాన్ని తాళం వేసి ఉంచేది



లేదని ఓటర్ల ముందుకు వెళ్లింది. గత ఐదు సంవత్సరాలలో ఇరుగు పొరుగు దేశాలలో తలెత్తిన సమస్యల కారణంగా విదేశీ పెట్టుబడులు ఉరుగ్వేకు వచ్చినప్పటికీ అక్కడి ప్రమాణాల ప్రకారం చూస్తే నేరాలు, మాదక ద్రవ్యాల జాఢ్యం సవాలుగా మారింది. భద్రత లేదని జనం భావించారు.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## అలా చేస్తే నేరం కాదు

సంబంధాలపై సుప్రీంకోర్టు గురువారం సంచలన తీర్పు ఇచ్చింది. పెళ్లైన తర్వాత భార్య అయినా, భర్త అయినా మరొకరితో ఇష్టంగా శృంగారంలో పాల్గొంటే నేరం కాదని పేర్కొంది. చాలా కాలం పాటు సహజీవనం చేసి, శృంగారంలో పాల్గొని విభేదాల కారణంగావిడిపోయిన తర్వాత పురుషులపై అత్యాచారం కేసు పెట్టడం సరైంది కాదని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం అభిప్రాయపడింది. పెళ్లి చేసుకుంటారన్న హామీతోనే శారీరక సంబంధం పెట్టుకుంటారని కచ్చితంగా చెప్పలేమని పేర్కొంది. ముంబైలోనే ఖర్గార్ స్టేషన్ లో ఏడేళ్ల క్రితం ఓ వివాహితుడిపై విడో పెట్టిన రేప్ కేసుపై విచారణ సందర్భంగా సుప్రీం ఈ వ్యాఖ్యలు చేసింది. విడో వేసిన పిటిషన్ సుప్రీం కొట్టివేసింది. మైనర్ గా ఉన్న అమ్మాయి ఇష్టపూర్వకంగా శృంగారంలో పాల్గొంటే అది నేరంగా పరిగణిస్తున్నారు. దాని రేపు కేసుగా నమోదు చేయవచ్చు. మైనర్ బాలికతో శృంగారం జరపడం అత్యాచారం కిందకే వస్తుందని బాంబే హైకోర్టు తీర్పు చెప్పింది. "ఈవీఎంల స్థానంలో పేపర్ బ్యాలట్లతో ఎన్నికలు-సుప్రీం కీలక తీర్పు..!" ఆమె సొంత భార్యే అయినా, ఇష్టంతో శృంగారంలో పాల్గొన్నా నేరమేనని స్పష్టం చేసింది. 18 ఏళ్లు నిండని బాలికతో శారీరక సంబంధం పెట్టుకోవడం నేరమని తేల్చి చెప్పింది. అయితే పెళ్లై, భార్య 18 సంవత్సరాలు దాటినా తర్వాత ఆమె ఇష్టం లేకుండా శృంగారంలో పాల్గొనడం నేరంగా పరిగణించాలని డిమాండ్ ఉంది. అలాగే అత్యాచార బాధితురాలి పేరు, ఫొటో, వీడియోను బహిరంగ పరుచ్చొద్దని సుప్రీం స్పష్టం చేసింది.

## పార్లమెంటులోకి ప్రియాంక

తాజాగా అదే ఫ్యామిలీ నుంచి ప్రియాంక గాంధీ సైతం ఎంపీగా గెలుపొందడంతో ఆ ఫ్యామిలీలో కనిపించిన ఆనందం అంతాఇంతా కాదు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో ప్రియాంక గాంధీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. దాదాపు 4 లక్షలకు పైగా మెజార్టీతో ఆమె బంపర్ విజయం సాధించారు. ఆమె సోదరుడు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కంటే ఎక్కువ ఓట్లు సాధించారు. అయితే.. ఆమె తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లోకి దిగడం.. మొదటిసారే భారీ విక్టరీ సాధించడంతో గాంధీ ఫ్యామిలీలోనూ, కాంగ్రెస్ పార్టీలోనూ సంబరాలు కనిపించాయి. ఈ మేరకు నేడు ప్రియాంక గాంధీ పార్లమెంటులో తొలిసారి ప్రమాణ స్వీకారం చేశారు. మొట్టమొదటి సారి ఆమె పార్లమెంటులో అడుగుపెట్టారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ రాయ్‌బరేలీ, వయనాడ్ రెండు చోట్ల పోటీచేసి గెలుపొందారు. రెండుచోట్ల గెలుపొందడంతో ఓ స్థానానికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో రాహుల్ వయనాడ్ స్థానానికి రాజీనామా చేశారు. ఆ స్థానానికి తన చెల్లి ప్రియాంక గాంధీని పోటీలో నిలిపారు. ఈ నేపథ్యంలో ఆమె ఘన విజయం సాధించారు. అయితే.. మొదటిసారి ప్రియాంక పార్లమెంటులోకి అడుగుపెట్టడంతో ఆమెపై పలు విషయాలు ట్రోల్స్ అవుతున్నాయి. ఇందిరాగాంధీ మరోసారి పార్లమెంటులోకి వచ్చారన్న అభిప్రాయం వెల్లడవుతోంది. ఇందిరాగాంధీ వారసత్వాన్ని ఆమె పుణికి పుచ్చుకుంటారన్న టాక్ నడుస్తోంది. ప్రియాంక సామర్థ్యంపై రాజకీయ నిపుణులు సైతం విశ్లేషణలు చేస్తున్నారు. ఇందిరాగాంధీలోని కొన్ని క్వాలిటీస్ ఆమెలో కనిపిస్తున్నట్లుగా చెబుతున్నారు. ఇప్పటివరకు ప్రియాంకకు మంచి వ్యూహకర్తగా మాత్రమే పేరుంది. ఇప్పుడు మంచి నాయకురాలిగానూ గుర్తింపు సాధిస్తారని అంటున్నారు. మీడియాకు సమాధానాలు చెప్పడంలోనూ, ప్రత్యర్థులను విమర్శించడంలోనూ ఆమె నేర్పరి అని అంటున్నారు. అంతేగాకుండా హిందీ, ఇంగ్లిష్ భాషల్లో స్పష్టంగా మాట్లాడగలిగే సామర్థ్యం, నైపుణ్యం ఆమెలో ఉండడంతోపాటు ఇందిరాగాంధీ వారసత్వం కూడా ఓ మైలేజీ అని అంటున్నారు.

## ఢిల్లీలోని బాంబు పేలుడు

పాటు స్కూలు గోడ కూడా కూలిపోయింది. ఈ నేపథ్యంలో తాజాగా ఢిల్లీలోని ఓ మల్టీప్లెక్స్ సమీపంలో మరోసారి భారీ పేలుడు సంభవించింది. అవును... దేశ రాజధానిలోని ప్రశాంత్ విహార్ లో గల పీవీఆర్ మల్టిప్లెక్స్ సమీపంలో గురువారం భారీ పేలుడు సంభవించింది. దీంతో స్థానికులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. ఏమి జరుగుతుందో కాసేపు అర్థం కాలేదని అన్నారని తెలుస్తోంది. ఈ సమయంలో సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఈ సమయంలో పోలీసులతోపాటు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా దర్యాప్తు చేపట్టిన ఢిల్లీ పోలీసులు... ఈ ఘటనలో ఓ ఆటో డ్రైవర్ స్వల్పంగా గాయపడినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో నిర్బంధ తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. అయితే... ఇప్పుడు పేలిన బాంబు తక్కువ తీవ్ర కలిగినది అయ్యి ఉంటుందని భావిస్తున్నారు! కాగా... సరిగ్గా నెల రోజుల క్రితం ఇదే ప్రాంతంలోని సీఆర్పీఎఫ్ స్కూల్ ఎదుట బాంబు బ్లాస్ట్ సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన జరిగిన ప్రాంతంలో పేలుడు ధాటికి స్కూల్ గోడ కూలిపోయింది. ఆ స్కూల్ సమీపంలో ఉన్న షాపులు, కార్లు దెబ్బతిన్నాయి. ఈ సమయంలో... దట్టమైన పొగ వ్యాపించింది! అయితే... ఈ బ్లాస్ట్ వెనుక ఖలిస్థానీ హస్తం ఉన్నట్లు నాడు వార్తలు హల్ చల్ చేశాయి. వీటికి బలం చేకూరుస్తూ... ఈ పేలుడు పాల్పడింది తామేనంటూ ఖలీస్థానీ అనుకూల గ్రూపు "జస్టిస్ లీగ్ ఇండియా" ప్రకటించుకుంది. ఈ నేపథ్యంలో తాజా పేలుడు కూడా అచ్చు నాటి ఘటనలాగే ఉందని అంటున్నారు. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది!

## టీడీపీకి గవర్నర్ పదవి

గవర్నర్ గా అవకాశం ఇవ్వనున్నట్లు సమాచారం ఇచ్చింది. దీంతో, గవర్నర్ పదవి కోసం తమ పార్టీ నేతను చంద్రబాబు ఎంపిక చేయాల్సి ఉంది. టీడీపీ నుంచి ఇద్దరి పేర్లు ప్రముఖంగా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. చంద్రబాబు ఛాయిస్ రేసులో సీనియర్ నేతలు అశోక్ గజపతిరాజు, యనమల ఉన్నాయి. కాగా, తాజాగా మరో సీనియర్ నేత వర్ల రామయ్య పేరు తెర మీదకు వచ్చింది. దీంతో..ఇప్పుడు ఈ ముగ్గురిలో చంద్రబాబు ఛాయిస్ ఎవరో తేలాల్సి ఉంది.

**రేసులో ఆ ముగ్గురు :** అశోక్ గజపతి రాజు, యనమల తొలి నుంచి టీడీపీలో కీలకంగా వ్యవహరించారు. చంద్రబాబుకు తోడుగా నిలిచారు. ఇద్దరూ అసెంబ్లీ స్పీకర్లుగా..ఆర్ధిక మంత్రులుగా వ్యవహరించారు. అశోక్ గజపతి రాజు కేంద్రంలోనూ టీడీపీ మంత్రిగా పని చేసారు. ప్రస్తుత ప్రభుత్వం లో ఇద్దరికీ ప్రాతినిధ్యం లేదు. ఇద్దరి కుమార్తెలు టీడీపీ ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి ఇస్తే..యనమలకు రాజ్యసభ అవకాశం దక్కుతుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. అదే విధంగా వర్ల రామయ్య పేరు పైనా చర్చ జరుగుతోంది. గతంలో రాజ్యసభ అభ్యర్థుల ఖరారు విషయంలో చివరి వరకు వర్ల రామయ్య పేరు తెర మీద ఉండటం..చివరి నిమిషంలో మరొకరికి దక్కటం జరిగింది. దీంతో, వర్ల రామయ్య కు ఎంత వరకు ఛాన్స్ ఉంటుందనేది తేలాల్సి ఉంది.

**చంద్రబాబు నిర్ణయం :** ఇప్పుడు ఈ ముగ్గురి పేర్లనే చంద్రబాబు పరిశీలిస్తారా.. అనూహ్యంగా కొత్త పేరును ఎంపిక చేస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. గతంలో ఎన్డీఏ హయాంలో టీడీపీకి స్పీకర్ గా అవకాశం వస్తే నాడు చంద్రబాబు స్పీకర్ గా బాలయోగి పేరు ఖరారు చేసారు. అదే విధంగా ఇప్పుడు ఏపీలో సామాజిక సమీకరణాలు రాజకీయంగా కీలకంగా మారాయి. బీసీ, ఎస్సీ వర్గాలకు పార్టీ నుంచి గవర్నర్ పదవి కి చంద్రబాబు సిఫార్సు చేసే అవకాశం ఉందనే అంచనా వ్యక్తం అవుతోంది. అయితే, అశోక్ గజపతి రాజు అందరికీ ఆమోదయోగ్య మైన నేత కావటంతో ఆయనను కాదనలేని పరిస్థితి. దీంతో, చంద్రబాబు గవర్నర్ విషయంలో పార్టీ పోలిట్ బ్యూరోలో చర్చించిన తరువాత నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఫైనల్ గా ఎవరి వైపు మొగ్గు చూపుతారనేది పార్టీలో ఆసక్తి కరంగా మారింది.

## కార్పొరేటర్లే సర్వస్వం

మద్యం వ్యవహారాల్లో ఎమ్మెల్యేలు ఇప్పుడు నేరుగా జోక్యం చేసుకోకుండా.. తమకు అనుంగులుగా ఉన్న కొందరు కార్పొరేటర్లను రంగంలోకి దింపుతున్నారు. విజయవాడ, విశాఖపట్న, గుంటూరు తదితర నగరాల్లో ఏం జరగాలన్నా..కార్పొరేట్లను కలుసుకునే విధానం తెచ్చారు. ఎమ్మెల్యేలకు కార్యాలయాలు ఉంటాయి. కానీ, అక్కడకార్పొరేటర్లు తిష్ట వేస్తున్నారు. ఎవరైనా పనులపై వెళ్తే.. వెంటనే వారితో చర్చించి.. బేరాలు కుదుర్చుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి. కేవలం విమర్శలేకాదు.. టీడీపీ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు కూడా.. ఈ ఫిర్యాదులే ఎక్కువగా వస్తున్నా యి. కార్పొరేటర్ల దూకుడును కట్టడి చేయాలని చూస్తే.. తెరవెనుక ఎమ్మెల్యేలు ఉన్నారన్న వాదన బలంగా వినిపిస్తోంది. విజయవాడలోని మూడు నియోజకవర్గాల్లో రెండు చోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. గుంటూరులో ఏకంగా.. ఎమ్మెల్యేకు సమాంతరంగా కార్పొరేటర్లు వ్యవహారాలను నడిపిస్తున్నారు. ఈ పరిణామాలతో పార్టీకి మరో బ్యాడ్ నేమ్ ఖాయమని అంటున్నారు పరిశీలకులు.

## సీనియర్లకు సెలవేనా ?

మోస్ట్ లీడర్లు అయ్యారు వారంతా ఏడు పదులకు చేరువ అవుతున్నారు. కొందరు అయితే ఏడు పదుల వయసుని దాటేశారు కూడా. టీడీపీలో సీనియర్ల పరిస్థితి ఏమిటి అన్నది ఇపుడు చర్చగా సాగుతోంది. 2019 దాకా ఒక వెలుగు వెలిగారు సీనియర్లు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం వారికి పార్టీ విధానం ఏంటి అన్నది కొంత వరకూ అర్ధం అయింది. టికెట్ల పంపిణీలోనే జూనియర్లకు కొత్త ముఖాలకు చాలా చోట్ల టికెట్లు ఇచ్చారు. ఇక తప్పదు అనుకున్న చోట అనివార్యమైన చోట మాత్రమే సీనియర్లకు టికెట్లు ఇచ్చారు. మరి కొన్ని చోట్ల సీనియర్ల రాజకీయ వారసులకు టికెట్లు ఇచ్చి వారిని అలా సంతృప్తి పరచారు. అంతే కాదు ఎన్నికల అనంతరం టీడీపీ కూటమి మంత్రివర్గం కూర్పులో చూస్తే జూనియర్లకే పెద్ద పీట వేశారు. అతి తక్కువ మంది మాత్రమే సీనియర్లకు చోటు దక్కింది. ఆ విధంగా తమకు బెర్త్ ఖాయమని అనుకున్న సీనియర్లు అంతా తరువాత పరిణామాలను చూసి కొంత నిరాశ చెందారు. టీడీపీ అధికారంలోకి వస్తే కచ్చితంగా మంత్రులు వీరే అవుతారు అని జనం కూడా ఈజీగా గెస్ చేసే విధంగా ఉండే వారంతా ఇపుడు జస్ట్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోయారు ఇక టీడీపీ కూటమి ఎన్నడూ లేవి విధంగా ప్రభుత్వ విప్ లను పదిహేను మంది దాకా తీసుకుంది. అందులో టీడీపీకి 11 మంది ఉంటే వారిలో కూడా అత్యధికులు కొత్త వారూ మొదటి సారి గెలిచిన వారు కావడం విశేషం. దాంతో సీనియర్లకు స్పష్టంగా ఏదో విధంగా సంకేతాలు అందుతున్నాయని అంటున్నారు. ఒకపుడు పార్టీలో ఐదారుసార్లు గెలిచామని చెప్పుకోవడం క్రెడిట్ అయితే ఇపుడు అదే మైనస్ గా మారుతోంది అని అంటున్నారు. ఎంతో మంది కీలక పదవుల మీద ఆశలు పెట్టుకున్నారు. టీటీడీ చైర్మన్ కూడా పార్టీకి చెందిన వారికి కాకుండా ఒక మీడియా అధిపతికి ఇచ్చారు. దాంతో సీనియర్లు అయితే తమ బాధను చెప్పుకోలేక సతమతమవుతున్నారు అని అంటున్నారు. అయితే మాత్రం వారు ఏమి చేయగలిగే పరిస్థితులలో లేరని అంటున్నారు. ఇపుడు చూస్తే రాజ్యసభ సీట్లు మూడు ఖాళీ అవుతున్నాయి. ఇందులో కూడా సీనియర్ నేతలు పలువురు తమకు చాన్స్ దక్కాలని కోరుకుంటున్నారు. అయితే వారి ఆశలు కూడా హుళక్కి అయ్యేలాగానే ఉన్నాయని అంటున్నారు. ఎందుకంటే సీనియర్లు అంటే ఇక మీదట పార్టీలో సలహాదారులుగా మార్గదర్శకులుగా ఉంటూ నడిపించాల్సి ఉంటుందని అంటున్నారు అలా పొలిట్ బ్యూరోలో సీనియర్లను ఉంచుతున్నారు. రానున్న రోజులలో అంటే జమిలి ఎన్నికలు వచ్చినా లేదా షెడ్యూల్ ప్రకారం 2029లో ఎన్నికలు జరిగినా కూడా టీడీపీలో నూటికి తొంబై శాతం పైగా కనిపించేది జూనియర్లు కొత్త ముఖాలే అంటున్నారు. దాదాపుగా నాలుగున్నర దశాబ్దాల చరిత్రను కలిగిన టీడీపీ మరో అర్ధ శతాబ్దం పాటు ఇదే విధంగా ముందుకు సాగాలీ అంటే అప్పట్లో అన్న గారు యువకులకు పిలిచి టికెట్లు ఇచ్చి పార్టీలో కీలక నేతలను చేసినట్లుగా ఇపుడు కూడా అదే విధంగా చేయాలని చూస్తున్నారు. దాంతో సీనియర్లకు రెస్ట్ తప్పదని అంటున్నారు. ఇక దశాబ్దాలుగా అధికారం అందుకున్న వారు సీనియర్లలో అత్యధికం ఉన్నారు. దాంతో వారు పార్టీకి శ్రేయోభిలాషులుగా అతి ముఖ్య సలహాదారులుగా మారి తమ రాజకీయ ఉత్సాహాన్ని ఆరాటాన్ని ఆ విధంగానే తీర్చుకోవాల్సి ఉంటుందని అంటున్నారు. మొత్తానికి సీనియర్లకు సెలవా అంటే అదే విధమైన సంకేతాలు అయితే టీడీపీ ఇస్తోంది అని అంటున్నారు.

## స్ట్రాంగ్ రియాక్షన్

తాజాగా వైఎస్ జగన్ స్పందించారు. దీనిపై ఫుల్ క్లారిటీ ఇస్తూ.. తనపై ఒక వర్గం మీడియా తప్పుడు ప్రచారం చేసిందని ఆరోపిస్తూ వారికి 48 గంటలు డెడ్ లైన్ విధించారు. ఈ క్రమంలో.. డిసెంబర్ 1న సెకీ.. రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య ఒప్పందం జరిగిందని.. ఒప్పందంలో సెకీ, ఏపీ ప్రభుత్వం, డిస్కంలు సంతకాలు చేశాయని జగన్ తెలిపారు. 2021 సెప్టెంబర్ 15న రాష్ట్ర ప్రభుత్వానికి సెకీ నుంచి లేఖ వచ్చిందని.. యూనిట్ కు రూ.2.49 కి విద్యుత్ ఇస్తామని అందులో సెకీ పేర్కొందని.. ఐఎస్ టీఎస్ ఛార్జీలు లేకుండా సెకీ ఆఫర్ చేసిందని.. 9 వేల మెగావాట్ల సోలార్ పవర్ అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ఇది ఏపీ చరిత్రలో అతి తక్కువకు చేసుకున్న ఒప్పందం జగన్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఉచిత విద్యుత్ కు రూ.9వెల కోట్లకు పైగా ఖర్చు చేశామని చెప్పిన జగన్... రాష్ట్రానికి మంచి చేస్తే బురద జల్లుతున్నారని అన్నారు. చంద్రబాబు పీపీఏల వల్ల రాష్ట్ర ప్రభుత్వం యూనిట్ కు అదనంగా రూ.3.41 కట్టాలని.. ఫలితంగా చంద్రబాబు నిర్ణయం వల్ల ఏడాదికి రూ.1,500 కోట్లు అదనపు భారం పడిందని తెలిపారు. ఇదే వైసీపీ ప్రభుత్వ హయాంలో సృష్టించిన సంపద లక్ష కోట్ల రూపాయలు అని జగన్ నొక్కి చెప్పారు. ఇదే సమయంలో... చంద్రబాబు హయాంలో రూ.87 వేల కోట్ల సంపద ఆవిరైందని జగన్ అన్నారు. గౌతం అదానీపై అమెరికాలో నమోదైన కేసుల్లో తన పేరు ఉందన్న ప్రచారంపైనా జగన్ స్పందించారు. ఆ ఆరోపణల్లో తన పేరు ఎక్కడా లేదని, అది ఉత్త మూర?పు ప్రచారం మాత్రమేనని అన్నారు. ఈ సందర్భంగా తనపై తప్పుడు రాతలు రాస్తున్నాయంటూ రెండు పత్రికలకు డెడ్ లైన్ విధించారు! ఈ సందర్భంగా... సీఎంలు పారిశ్రామికవేత్తలను కలుస్తారని.. తన ఐదేళ్ల కాలంలో అదానీని కలిశాను.. విద్యుత్ ఒప్పందాలకు ముడిపెట్టి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని.. వాళ్లపై పరువు నష్టం దావా వేస్తానని జగన్ తెలిపారు. వాస్తవాలు వక్రీకరించి పదే పదే అబద్ధాలు రాస్తున్నాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలోనే ఆ కేసులో తన పేరు ఎక్కడా లేకున్నా రెండు మీడియా సంస్థలూ తన పరువు ప్రతిష్టలు దెబ్బ తీసేలా అబద్ధాలతో ప్రచారం చేస్తున్నాయని.. వాటికి లీగల్ నోటీసులు పంపిస్తానని.. 48 గంటల్లో క్షమాపణలు చెప్పకపోతే రూ.100 కోట్లకు పరువు నష్టం దావా వేస్తానని జగన్ హెచ్చరించారు.

## డిప్యూటీ సీఎం యత్నం

కున్నారు. ఈ క్రమంలో నియోజకవర్గంలో పర్యటించి అన్నీ సిద్ధం చేసుకున్నారు. కానీ, కూటమి పార్టీల సీట్లు పంపకాల్లో భాగంగా అనకాపల్లి స్థానాన్ని బీజేపీ తీసుకోవడంతో నాగబాబుకు అవకాశం దక్కలేదు. ఆ సమయంలోనే రాజ్యసభకు పంపిస్తానని నాగబాబుకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ కావడంతో దీనిలో ఒకటి తీసుకుని నాగబాబును పెద్దల సభకు పంపించాలని పవన్ భావిస్తున్నారు

## వాలంటీర్లకు నో ఛాన్స్ !

వారికి అవకాశం ఇచ్చే అవకాశాలు మాత్రం కనిపించటం లేదు. తాజాగా సచివాలయాల శాఖ కు సంబంధించిన యాప్ నుంచి వాలంటీర్ల హాజరు ఆప్షన్‌ను తెలిగించారు. ఇప్పటి వరకు గ్రామ, వార్డు సచివాలయాల యాప్ లో వాలంటీర్ల హాజరు ఆప్షన్ కొనసాగింది. ఇప్పుడు తాజాగా యాప్ లో ఈ ఆప్షన్ తెలిగించినట్లు వాలంటీర్ల సంఘాల నేతలు వెల్లడించారు. దీంతో, ప్రభుత్వం ఇక వాలంటీర్ వ్యవస్థ కొనసాగించే ఆలోచనలో లేదనే సందేహాలు పెరుగుతున్నాయి.

**ప్రభుత్వం డిసైడ్ అయిందా :** తాజాగా జరిగిన అసెంబ్లీ సమావేశాల వేళ ఏపీ శాసనమండలిలో వాలంటీర్ల వేతనాల అంశం పైన చర్చకు వచ్చింది. స్పందించిన మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అసలు ప్రస్తుతం వాలంటీర్ వ్యవస్థ అమల్లో లేదన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలోనే 2023 ఆగస్టు తరువాత వాలంటీర్లు రెన్యువల్ కాలేదని.. ఈ మేరకు ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదని మంత్రి స్పష్టం చేసారు. అసలు అమల్లోనే లేని వాలంటీర్ల వ్యవస్థకు జీతాలు ఎలా చెల్లిస్తామని ప్రశ్నించారు. అమల్లోనే లేని వాలంటీర్లు ఎలా రాజీనామాలు చేస్తారని మంత్రి వ్యాఖ్యానించారు. వాలంటీర్ల రెన్యువల్ పైన నిర్ణయం తీసుకోని వైసీపీ ప్రభుత్వం నాడు వాలంటీర్లను.. ప్రజలను మోసం చేసిందని మంత్రి ఆరోపించారు.

**తాజా నిర్ణయంతో :** ప్రభుత్వం వాలంటీర్లను కొనసాగించాలంటే ఈ మేరకే రెన్యువల్ జీవో ఇవ్వవచ్చని వైసీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. అదే విధంగా అంతకు ముందు డిప్యూటీ సీఎం పవన్ సైతం వాలంటీర్ల పైన కీలక వ్యాఖ్యలు చేసారు. వాలంటీర్లను రద్దు చేయాలని పంచాయితీ ఛాంబర్ నేతలు పవన్ ను కోరగా.. వాలంటీర్లు ఉద్యోగంలో ఉంటే రద్దు చేయొచ్చు.. కానీ వాళ్లు అసలు వ్యవస్థలోనే లేరు.. ఇదో సాంకేతిక సమస్య అంటూ తేల్చి చెప్పారు. వాలంటీర్లకు మేలు చేయాలనే ఆలోచలతోనే కూటమి ప్రభుత్వం ఉందని చెప్పారు. దీంతో, ప్రభుత్వం కొత్తగా వాలంటీర్ల వ్యవస్థ పైన కొత్తగా నిర్ణయం తీసుకోవాల్సి ఉందనే అంశం స్పష్టం అవుతోంది. కానీ, సంకేతాలు భిన్నంగా ఉన్నాయి. దీంతో, ప్రభుత్వం వైపు వాలంటీర్లు ఆశగా ఎదురు చూస్తున్నారు.

## ఏపీలో వ్యవస్థలు- అవస్థలు

భాగం. ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల రక్షణకు పూనిక వహించాల్సిన ఈ విభాగం.. సర్కారు పెద్దల ఆశీస్సుల కోసం గాడి తప్పడం నిజంగానే ఆవేదన, ఆందోళన కలిగించే విషయం. ఇదే ఇప్పుడు చంద్రబాబుకు ఇబ్బందిగా మారింది. వ్యవస్థలు ఇలా దారుణ స్థితికి చేరుకోవడం అనేది రాష్ట్రంలో తొలిసారి కావడం.. దీనిని చక్కదిద్దడంచేతుల్లో లేకపోవడం వంటివి బాబును ఇబ్బందికి గురి చేస్తోంది. ఇదిలావుంటే.. వాస్తవానికి దేశంలోనూ ఇలానే పరిస్థితి ఉండడం గమనార్హం. ఎన్‌ఫోర్స్‌మెంటు డైరెక్టరేట్ (ఈడీ) నుంచి సీబీఐ, ఐటీ, కాగ్ సహా అనేక సంస్థలు కూడా గాడి తప్పుతున్నారు. వాస్తవానికి రాజ్యాంగ బద్ధమైన ఈ సంస్థలు తమ కర్తవ్యాలను నిష్కర్షగా పాటించాలి. కానీ, రాజకీయ నేతలు.. అధికారంలోఉన్నవారు చెబుతున్న ప్రకారం ఆడుతూ.. ఇబ్బందులకు గురి చేయడం..అక్రమ కేసులు పెట్టడం వంటివి ప్రజాస్వామ్య స్ఫూర్తికి.. రాజ్యాంగానికి కూడా విఘాతం కలిగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు ఈ వ్యవస్థలను గాడిలో పెట్టే విషయంపై దృష్టి సారించడం పట్ల మేధావులు సైతం హర్షం వ్యక్తంచేస్తున్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం/ నవంబర్/29/2024

3

www.viswamvoice.com


## జ్యోతిరావు పూలే వర్ధంతిలో నివాళులు అర్పించిన ఎస్పీ



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** మహాత్మా జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డి నరసింహ కిషోర్,పోలీసు అధికారులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో కులపరమైన వివక్షను, అన్యాయాలను రూపుమాపడానికి, మహిళల హక్కుల పరిరక్షణ కొరకు తన జీవితాన్ని ధారపోసిన మహా మనిషి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. వెనుకబడిన, బడుగు, బలహీన వర్గాలకు హక్కులు కల్పించడం, అలాగే మహిళలకు విద్యావకాశాలు అందించడంలో ఆయన చేసిన కృషి అపూర్వమైనది అని అన్నారు. ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని, మనం కూడా సమానత్వం,న్యాయం కోసం కృషి చెయ్యాలని,పూలే ఆశయాలు నేటికీ సమాజానికి అత్యంత అవసరం అని వారిని స్మరించుకున్నారు.

## బీసీ కుల గణన సర్వే నివేదిక శాసనసభలో ప్రవేశపెట్టాలి

### ఎమ్మెల్సీ కుడుపూడి



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** బీసీ కుల గణన సర్వే నివేదిక శాసనసభలో ప్రవేశపెట్టాలి.. ఎమ్మెల్సీ కుడిపూడి డిమాండ్. గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకుఅప్పటి బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ జరిగిన రాష్ట్ర బీసీ కుల గణన సర్వే నివేదికను నేటి కూటమి ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టాలని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ డిమాండ్ చేశారు గురువారం పట్టణంలోని చిల్డ్రన్స్ పార్క్ వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి బిసి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సూర్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మాదిరిగా బీసీలకు రాజ్యాధికారం కై ప్రత్యేక చైర్మన్ ను నియమించారని. అలాగే తక్షణం రాష్ట్రంలో కులగనన చేపట్టాలని వైసీపీ పార్టీని తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 139 బీసీ కులాల వృత్తిని ఆధారంగా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. 50% రిజర్వేషన్ బెంచ్ మార్క్ ఎత్తివేయాలని సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మట్టపర్తి నాగేంద్ర. కుడిపూడి త్రినాథ్. ముంగర ప్రసాద్. చిట్టూరి పెదబాబు చీకురు మల్లి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# కాకినాడ కలెక్టర్ సింగం హీరో వలె..!!




- సముద్రంలో ఛేజింగ్ సీన్
- సముద్రంలో సింగం-2 సీన్ రిపీట్
- కాకినాడ నుంచి పశ్చిమ ఆఫ్రికా నౌకలో పేదల బియ్యం
- సముద్రంలోకి వెళ్లి తనిఖీ చేసిన కాకినాడ కలెక్టర్
- 'స్టెల్లా ఎల్' షిప్‌లో 640 టన్నుల పీడీఎస్ బియ్యం గుర్తింపు
- కాకినాడ పోర్టులో సోదాలు



**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** పేదల బియ్యం(పీడీఎస్) అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటంలేదు. కాకినాడ పోర్టు ద్వారా అడ్డదారిన విదేశాలకు తరలిపోతూనే ఉన్నాయి. ఇక్కడి యాంకరేజి పోర్టులో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పశ్చిమ ఆఫ్రికా వెళ్లేందుకు సిద్ధమైన స్టెల్లా ఎల్ నౌకలో 640 మెట్రిక్ టన్నుల పేదల బియ్యాన్ని గుర్తించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు ఈ సోదాలు చేపట్టారు. బార్జిలు నిలిపే ప్రాంతం నుంచి సముద్రంలో గంటపాటు ఓడలో కలెక్టర్ ప్రయాణించారు. 'స్టెల్లా- ఎల్' నౌక ఉన్న ప్రాంతానికి పోలీసు, పోర్టు, మెరైన్, రెవెన్యూ, పౌరసరఫరాల బృందంతో చేరుకున్నారు. నౌకలోని ఐదు గదుల్లో (హేచెస్) నిల్వ ఉంచిన బియ్యం నిల్వల నమూనాలు సేకరించారు. 3, 5 గదుల్లోకి దిగి ప్రత్యక్షంగా నిల్వలు పరిశీలించారు. అనుమానం ఉన్నవాటిని అక్కడికక్కడే రసాయనాలతో పరీక్షించారు. 52 వేల టన్నుల సామర్థ్యం ఉన్న నౌకలో 38 వేల టన్నుల బియ్యం లోడయ్యిందని.. అందులో 640 టన్నులు పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించామని కలెక్టర్ విలేకర్లకు తెలిపారు. గతంలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సీజ్ చేసిన పేదల బియ్యాన్ని ఇటీవల బ్యాంకు గ్యారంటీతో విడుదల చేశామని..పట్టుకున్న బియ్యం నిల్వలు అలాగే ఉన్నాయని అనిపిస్తోందన్నారు. అక్కడున్న మిగిలిన నిల్వలు బాయిల్డ్ రైస్‌గా పేర్కొన్నారు. పీడీఎస్ బియ్యంపై రసీదులు తనిఖీ చేశాక నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. కాకినాడ కేంద్రంగా బియ్యం అక్రమ రవాణా సమాచారంతో గత 2 రోజులుగా తనిఖీలు సాగుతున్నాయి. సోదాల్లో స్వాధీనం చేసుకున్నది పేదల బియ్యమే అని అధికారులు చెబుతున్నా అక్రమాలపై పూర్తిస్థాయి స్పష్టత లేదు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ సుధీర్ మంగళవారం రాత్రి కరప మండలం నడకుదురులోని గోదాములో ఆకస్మిక తనిఖీలు చేసి ఐదు లారీల్లోని బియ్యాన్ని సీజ్ చేశారు. తెలంగాణ నుంచి వచ్చిన ఓ లారీలో పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించి నమూనాలను పరీక్షలకు పంపారు. గురువారం కలెక్టర్ ఆధ్వర్యంలో పోర్టులో సోదాలు సాగాయి. ఈ రెండుచోట్లా పట్టుకున్నది ఇటీవల బ్యాంకు గ్యారంటీతో విడుదలైన పేదల బియ్యమే అనే అభిప్రాయం వినిపిస్తున్నా..ఆ ముసుగులో సరకు తరలిపోతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**పోర్టు బార్జిలోనూ పేదల బియ్యం :** కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు బియ్యం ఎగుమతి చేసే నౌకలోకి ఎక్కించేందుకు వెళు తున్న బార్జి ఐవీ0073లో 1,064 టన్నుల బియ్యం నిల్వలను అధికారులు బుధవారం రాత్రి గుర్తించారు. ఇవి లావణ్, సాయితేజ ఎక్స్‌పోర్ట్స్‌కు చెందినవిగా తేలింది. వీటి నమూనాలు పరీక్షిస్తే పీడీఎస్ ఆనవాళ్లు ఉన్నాయని చెప్పారు. ఇటీవల బ్యాంకు గ్యారంటీతో విడుదలచేసిన పీడీఎస్ నిల్వలని చెబుతున్నారని, పత్రాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని డీఎస్‌వో ప్రసాద్ తెలిపారు.

### రోగులకు చికిత్స అందించడంలో

# సిబ్బంది తీరుపై అసంతృప్తి


అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి

తీరు మారకుంటే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిక



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించక పోయినా, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హెచ్చరించారు. అర్బన్ హెల్త్ సెంటర్ల పనితీరుపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందడంతో గురువారం 47వ వార్డు పరిధిలోని అర్బన్ హెల్త్ సెంటర్ ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి జనసేన పార్టీ రాజమండ్రి ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ కూటమి నాయకులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి లోటుపాట్లను గమనించారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్బన్ హెల్త్ సెంటర్లలో ఆన్ లైన్ నమోదు వల్ల కొంత జాప్యం జరుగుతోందన్నారు. ఇక్కడకి వచ్చే రోగులతో సిబ్బంది ఆప్యాయంగా మాట్లాడి తగ్గిపోతుందని భరోసా ఇస్తే రోగులకు సగం స్వస్థత చేకూరుతుందన్నారు. కాని రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి తోపాటు అర్బన్ హెల్త్ సెంటర్ల సిబ్బంది పనితీరు ఒకేలా ఉందని అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అలవడిన నిర్లక్ష్యం ఇప్పటికీ కొనసాగుతోందన్నారు.

రోగులతో కాని రోగుల బంధువులతో కాని మర్యాదపూర్వకంగా వ్యవహరించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హెచ్చరించారు. ఎన్నికల ముందు కూటమి అభ్యర్థిగా తాను ఆరోగ్య రాజమహేంద్రవరం గురించి హామీ ఇచ్చానని అందులో భాగంగా హెల్ప్ లైన్ ద్వారా ప్రజల నుంచి సమస్యలు తెలుసుకునేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్రం లో విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. అర్బన్ హెల్త్ సెంటర్ల పనితీరును ఇకనుంచి కూటమి ముఖ్య నాయకులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తారని చెప్పారు.సిబ్బంది ఇకనైనా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు.



### సాయుధ దళాల పతాక దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

# షణ్మోహన్ సగిలి

**సాయిధ దళాలు చేస్తున్న కృషిని గుర్తు చేసుకుంటూ ధారాళంగా విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్**

**కాకినాడ కలెక్టరేట్, విశ్వంవాయిస్ న్యూస్ :** సాయుధ బలగల జెండా దినోత్సవం పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సాయుధ దళాల పతాక దినోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ సాయుధ దళాల పతాక దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబరు మాసములో ఏడవ తేదిన నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సాయుధ దళాలు దేశరక్షణ కొరకు అహర్నిశలు కృషిచేస్తాయని అనునిత్యం మన భద్రతను, దేశ క్షేమానికి సంబంధించి నిరంతరం పోరాటం చేస్తుంటారని ఆయన పేర్కొన్నారు. మాజి సైనికులు, యుద్ధ వితంతువులు సంక్షేమం కోసం ఫ్లాగ్ డే సంధర్భంగా మనం అందించే విరాళాలు ఒక మంచి కార్యక్రమం కోసం సద్వినియోగం చేసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సాయుధ దళాలు కోసం ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా విరాళాలు అందించాలన్నారు. విరాళాలు అందచేసే వ్యక్తులు సంస్థలు, జిల్లా సైనిక్ సంక్షేమ కార్యాలయం వారి పేరు మీద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. జిల్లా పరిషత్ శాఖ, కాకినాడ బ్రాంచ్ లోని ఖాతా సంఖ్య 62064060623 ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ %ాదీ×చీ%0020974 నేరుగా జమ చేయవచ్చునని ఆయన తెలిపారు. ఈ విరాళాలు అందచేసే వారికి ఆదాయం పన్ను నుంచి మినహాయింపులు వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

### మృతుల కుటుంబాలకు ఎక్సగ్రెసియా ప్రకటించిన

# మంత్రి వాసంశెట్టి సుభాష్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** బాధితులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుంది. నిర్లక్ష్యం వహించిన ఠాగూర్ సంస్థపై చర్యాలు తీసుకుంటాం. బాధితులు మెల్లగా కొలుకొంటున్నారు .పరవాడ ఫార్మా పరిధిలోని ఠాగూర్ ల్యాబ్ లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఒక్కో కుటుంబానికి 40 లక్షల రూపాయలు చొప్పున ఆంధ్ర ప్రదేశ్ కార్మిక,ఫ్యాక్టరీల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎక్సగ్రెసియా ప్రకటించారు.ఈ నెల 26 వ తేదీన సాయంత్రం 4 గంటల 40 నిమిషాలకు ఠాగూర్ ల్యాబ్ రేటిస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలోని రియాక్టర్ జి ఎల్ 325 వద్ద జరిగిన ప్రమాదంలో హెచ్ సి ఎల్ క్లోరో ఫామ్ లీకేజీ కారణంగా కార్మికులు అస్వస్థకు గురవడం చాలా దురదృష్టం కరం..ప్రమాదంలో గాయపడిన కార్మికులలో ముగ్గురు కిమ్స్ హిస్పిటల్ లో చికిత్స పొందుతూ అదే రోజు ఒకరు మృతి చెందడం.మరొకరు ఈ రోజు ఉదయం మృతి చెందడం విచారకరం.ఘటనపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడం జరిగిందని .కార్మికులకు న్యాయం చేయాలని సంస్థ యాజమాన్యంతో మాట్లాడి 40 లక్షల రూపాయలు చొప్పున ఎక్సగ్రెసియా ఇచ్చేందుకు ఒప్పందం జరిగింది.ఐ సి యూ ఉన్న మరో కార్మికుడి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.రేపు మధ్యాన్నికి మెరుగు పడే అవకాశం ఉంది.మిగిలిన వారు కోలుకోవడం జరుగుతుంది.లీకేజీ ఘటనకు నిర్లక్ష్యం వహించిన సంస్థపై విచారణ జరిపంచి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.



## 24వ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో
# అయినవిల్లి శివతేజ స్కూల్ విద్యార్థులు ప్రతిభ

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** నవంబర్ 24 తారీకు ఆదివారం నాడు రామచంద్రపురం ఆర్.సి.యం చర్చ్ లో జరిగిన 24 వ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో అయినవిల్లి మండలంలోని ఉన్న శివతేజ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు సుమారు ఈ పోటీలకు వివిధ జిల్లాల నుంచి 800 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు కోచ్ పడాల అంజి తెలిపారు ఈ పోటీలకు శివతేజ స్కూల్ నుంచి 20 మంది విద్యార్థులు ప్రథమ ,ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు, విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ నంబూరి సందీప్ రాజు, నంబూరి శ్రీరామచంద్ర రాజు, ప్రిన్సిపల్ రామచంద్రరావు అభినందించారు



## సీనియర్ పాత్రికేయుడు
# గవర వెంకటరమణకి పితృవియోగం

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గం సీనియర్ పాత్రికేయుడు గవర వెంకటరమణ తండ్రి గవర సూర్య నారాయణ (73) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున కన్ను మూశారు. ఈయనకు భార్య ఇద్దరు కుమారులు,కుమార్తె కలరు.సూర్యనారాయణ మరణం పట్ల రామచంద్రపురం పట్టణం,మండలానికి చెందిన పలువురు అధికారులు, రాజకీయ ప్రముఖులు విచారం వ్యక్తం చేశారు.





శుక్రవారం 29/నవంబర్/2024
www.viswamvoice.com
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
విశ్వంవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

## ఘనంగా సామాజిక
# ప్రధమ తత్వవేత్త పూలే వర్ధంతి



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రాక్షారామ. భారతదేశ ప్రథమ సామాజిక తత్వవేత్త, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని నియోజకవర్గం ఎం.బీ.సీ సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వర రావు అన్నారు. యాట్ల ఆధ్వర్యంలో పూలే 134వ వర్ధంతి సందర్భంగా ద్రాక్షారామ మసీదు సెంటర్లో ఉన్న పూలే దంపతులు విగ్రహాలకు ప్రజా సంఘాలు సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం,కొత్తపల్లి దుర్గా ప్రసాద్,కోసనా కామేశ్వరరావు,నేదునూరి సూరిబాబు,మేడిశెట్టి శ్రీనివాస్,గారోజు సూరిబాబు,తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ 1873 సెప్టెంబర్ 24 న పూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ స్థాపించారని తెలిపారు.నూతన పార్లమెంటు ఆవరణలో పూలే విగ్రహంగా ఏర్పాటు చెయ్యాలని,రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో పూలే స్మృతి వనం ఏర్పాటు చెయ్యాలని,పూలే జయంతి రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిళ్ళకుర్తి స్వామి,కణితి రాంబాబు,ఎస్. సాయిబాబు,వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం

## - సమసమాజ స్థాపనకు చేయూతనిద్దాం - కూటమి నాయకులు ఆధ్వర్యంలో ఘన నివాళి



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ సంఘ సంస్కర్త,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త, మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు రామచంద్రపురం నియోజకవర్గంలోని కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అధ్యక్షతన నిర్వహించారు. రామచంద్రపురం నియోజవర్గంలోని ద్రాక్షరామ కూడలి, రామచంద్రపురంలోని ఉమ్మడి పార్టీ కార్యాలయం,మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం,జనసేన పార్టీ ఇన్చార్జ్ పొలిశెట్టి చంద్రశేఖర్,తెలుగుదేశం పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, కూటమి నాయకులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలకు,చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన అట్టడుగు వర్గాల పీడిత ప్రజల కోసం ఎనలేని సేవలు,త్యాగాలు చేశారని గుర్తు చేశారు. మెరుగైన సమాజ నిర్మాణం కోసం,స్త్రీ జాతి అభ్యున్నతి, విద్య కోసం అలుపెరగని కృషి చేశారని కొనియాడారు.సామాజిక న్యాయం,విద్య,మరియు మహిళా సాధికారత లక్ష్యంగా పూలే చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచన విధానాలు యావత్ భారతదేశానికి స్ఫూర్తి దాయకంగా, భావితరాలకు, నేటి ఆధునిక సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయి అనటం అతిశయోక్తి కాదన్నారు. అలాగే కుల వ్యవస్థ నిర్మూలన కోసం,మహిళా లోకం అభివృద్ధి కోసం 'సత్యశోధక్ సమాజ్'ను పూణేలో స్థాపించి ఎనలేని సేవలు అందించారన్నారు. పూలే ఆశయాలు, ఆదర్శాలు పాటించడం ద్వారా సమ సమాజాన్ని, సాధికారతను సాధించగలమని రామచంద్రపురం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంచుమర్తి బాబురావులు అన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ కూటమి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో అన్న సమారాధన

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం శ్రీ రాజరాజేశ్వరి పీఠం శ్రీనివాస్ శర్మ దంపతుల ఆధ్వర్యంలో గురువారంఅన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.దేవి శరన్నవరాత్రులు మహోత్సవం అనంతరం పూజా కార్యక్రమం తర్వాత ప్రతి సంవత్సరం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సత్య వోలు శ్రీనివాస్ శర్మ తెలిపారు.శివుడు విష్ణుకలిసి కలిసినది కాబట్టి కార్తీక మాసం అంటారు బ్రాహ్మణులు పెట్టే అన్నం తింటే దేహశుద్ధి అవుతుందని అంతేకాకుండా



అఖండ రాజయోగం కూడా వస్తుందని అన్నారు.ఈ అన్న సమారాధన చేస్తే 1000 ఏనుగులు వెయ్య గోవులు దానం చేస్తే ఎంత పుణ్యం కలుగుతుందో అన్న సమాధానం చేస్తే అంతే పుణ్యం వస్తుందని ఆయన అన్నారు. ఈ వేద పాఠశాలలో ఉచితంగా విద్య నేర్పిస్తామని ఇప్పటికే వంద మంది విద్యార్థులు నేర్చుకుంటున్నారని ఆయన అన్నారు.అన్న సమా రాధన కార్యక్రమంలో 1500 మంది భక్తులు ఇచ్చేసి భోజనం చేశారని ఆయన అన్నారు.

## ఉన్నత పాఠశాలను
# ఆకస్మిక తనిఖీ చేసిన ఉప విద్యాశాఖాధికారి



**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉప విద్యాశాఖాధికారి కాజూలూరు ఉన్నత పాఠశాల తనిఖీ కాకినాడ డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఎన్.వెంకటేశ్వరరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలకు విచ్చేసిన సందర్భంగా మధ్యహ్న బోజనంను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేసారు. పదవ తరగతి విద్యార్థులను మోటివేట్ చేయడమే కాకుండా వారికి అన్ని సబ్జక్ట్ లలో కీలకాంశాలను బోధించారు. ఈ సమస్త సృష్టికి మూలం సూర్యుడు అని అతని తరువాత అందరికీ కల్ప తరువులు మొక్కలు అంటూ వాటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు ప్రధానమంత్రి పిలుపు ఇచ్చినట్లు ఈ దేశంలో గల 140 కోట్ల మందిలో కనీసం 100 కోట్ల మంది తమ మాతృమూర్తి పేరిట ఒక మొక్క నాటి నట్లయితే మన భారతదేశం సస్యశ్యామలంగా మారుతుందని, విద్యార్థులలో ప్రేరణ కలిగించారు. అనంతరం పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలించి చక్కని ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించిన ప్రధానోపాధ్యాయులు పంపన కృష్ణమూర్తిని అభినందించారు. పదవ తరగతి పరీక్షలలో గత సంవత్సరం వలెనే ఉత్తమ ఫలితాలను సాధించాలని దిశా నిర్దేశం చేసారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన మాకే నామ్ పర్ ఏక్ పేడ్ అమ్మ పేరు తో ఒక చెట్టు కార్యక్రమంలో భాగంగా మొక్క నాటి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. పాఠశాలలో పచ్చదనం ఏర్పచడంపై ప్రధానోపాధ్యాయులకు కితాబు నిచ్చారు.

# మంత్రి తండ్రిని కలిసిన నాయి బ్రాహ్మణ సంఘం

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణ నాయి బ్రాహ్మణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో వాసంశెట్టి సత్యంని కలిశారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజకవర్గంలో నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ కొరకు ఆంధ్ర రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం కి విజ్ఞాపన పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## డిసెంబర్ 1న కామ్రేడ్ గుర్రాల పరంజ్యోతి
# 19వ వర్ధంతి సభను జయప్రదం చేయండి




**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రాక్షారామ. డిసెంబర్ 1న జరిగే కామ్రేడ్ గుర్రాల పరంజ్యోతి 19వ వర్ధంతి సభను జయప్రదం చేయండి- సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ పిలుపు. ద్రాక్షారామ స్థానిక గుర్రాల పరంజ్యోతి స్మారక గ్రంథాలయంలో ఈరోజు ఉదయం 11 గంటలకు ప్రెస్ మీట్ జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం, పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు తదితరులు మాట్లాడుతూ కామ్రేడ్ గుర్రాల పరంజ్యోతి దళిత, ఆదివాసి,బడుగు, బలహీన,పేద వర్గాల హక్కుల కోసం తన జీవితాంతం కృషి చేశారని. భూమి కోసం,భుక్తి కోసం, దేశముక్తి కోసం ఆయన అనేక ప్రతిఘటన పోరాటాలను నిర్మించారని, దోపిడి, పీడన, అణచివేత లేని సమాజం కామ్రేడ్ పరంజ్యోతి కోరుకున్నారని, పరంజ్యోతి అమరత్వం చెంది 19 సంవత్సరాలు కావస్తుందని.ఆయన్ని స్మరించుకుంటూ డిసెంబర్ 1 తేదీన ద్రాక్షారామ స్థానిక కామ్రేడు గుర్రాల పరంజ్యోతి స్మారక స్తూపం వద్ద సభ జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, సానుభూతిపరులు, కుటుంబ సభ్యులు, రైతులు, రైతు కూలీ సంఘ సభ్యులు,కార్మికులు, కష్టజీవులు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చింతా రాజారెడ్డి, అంబటి కృష్ణ, పట్టాభి, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల ర్యాలీ




**మండపేట మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని మండపేట రూరల్ సీఐ పీతల దొరరాజు అన్నారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ భారతదేశాన్ని సేఫ్ ఇండియగా మార్చాలనే సంకల్పంతో మండపేట మండలం తాపేశ్వరంలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండపేట రూరల్ సీఐ పి.దొరరాజు పాల్గొన్నారు. ఈ ర్యాలీని దొరరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం, సిగ్నల్ రూల్స్ పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ప్రతి నెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఈనెల సేఫ్ ఇండియా అనే ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించిన విద్యార్థులను ఆయన అభినందించారు. విద్యార్థుల ద్వారా ప్రజలకు ట్రాఫిక్‌పై అవగాహన తెలియజేయడం మంచి ప్రయత్నం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వాహన దారులకు పలు నిబంధనలను, సూచనలను, నినాదాలు ద్వారా తెలియజేశారు. ఈ కార్య క్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీనారా యణ, రాయవరం ఎస్సై బుచ్చిబాబు, స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ క్యాబ్ డ్రైవర్ బాధితుడు పరామర్శించిన మాజి మంత్రి


**రాజోలు నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లి గ్రామానికి చెందిన నేతల విద్యాసాగర్ ఉపాధి కోసం గల్ఫ్ కంట్రీలో పనిచేస్తున్న సమయంలో, క్యాబ్‌లో ప్రయాణిస్తుండగా యాక్సిడెంట్ జరిగి మరణించడం జరిగింది. విషయం తెలుసుకొని విద్యాసాగర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు. ఈ సందర్భంగా ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కుటుంబాన్నికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు వుంటాయని తెలియజేసారు.



# బీసీల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే..

## మండపేట బీసీ సంఘం ఆధ్వర్యంలో 134 వర్ధంతి

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేటలో గురువారం జ్యోతి రావ్ పులే వర్ధంతి నిర్వహించారు.మండపేట పెద్ద కాలువ వంతెన వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండపేట బీసీ సంఘం ఆధ్వర్యంలో 134 వర్ధంతి నిర్వహించారు. కరాచీ సెంటర్ లోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. మండపేట టౌన్ బీసీ సంఘం అధ్యక్షుడు మల్లువలస గణపతి అధ్యక్షత వహించారు. రాష్ట్ర జాతీయ బీసీ సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కోన సత్యనారాయణ మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అట్టడుగు వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఎల్లప్పుడూ పూలేను బీసీలు మరిచిపోకూడదన్నారు. జిల్లా జాతీయ సంఘం గౌరవ అధ్యక్షులు వీరమల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అట్టడుగు వర్గాల కోసం ఎంతో కృషి పోరాటం చేసారన్నారు. బీసీల వర్గాల బాగుపడాలంటే విద్య ఒక్కటే మార్గమని



గ్రహించి భార్య సావిత్రిబాయితో కలిసి అందరికీ విద్య నేర్పించారన్నారు. అణగారిన వర్గాలను చైతన్యపరిచి అభివృద్ధిపదంలో నడిపించిన మహాశక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పెంకె గంగాధరరావు, మండపేట నియోజకవర్గ అధ్యక్షులు విన్నకోట రాధాకృష్ణ, సెక్రెటరీ తీగిరెడ్డి మహేష్, సభ్యులు, చుక్కల అప్పారావు, పంపన శ్రీనివాసు, ఒంపోల్ పాల్ రాజ్, కాసిన కాశి, గోరు అన్నవరం, రామోజు కృష్ణ, నరసింహమూర్తి, మామిడి శెట్టి శ్రీనివాసు, అత్తిలి సత్యనారాయణ, గుత్తుల శ్రీనివాసు, తదితర బిసి నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు జనసేన పార్టీ వితరణ



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో ఇటీవల చూచిరేవుల గూడెం గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురై ఇళ్ళు దగ్ధం అయినా తెల్లం ముత్తయ్య కుటుంబానికి జనసేన పార్టీ వైస్ ఎంపీపీ బండారు సాంబ శివరావు ఆధ్వర్యంలో గురువారం నాడు వితరణ అందజేశారు. బాధితులకు దుప్పట్లు, 25 కేజీల బియ్యం, కూరగాయలు, అందజేయడం జరిగింది. అదేవిధంగా మచ్చ వినయ్ ప్రసాద్ బాధితులకు 1000/- రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కుంజా అనిల్, గండికోట పండు, లక్ష్మణ్, పెంకే హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈవీఎం, వీవీప్యాట్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల)లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్..రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ప్రతి నెల వీవీప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్ర మంలో ఆర్డీవో ఎస్.మల్లి బాబు, కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ జిల్లా ఎడిషన్

శుక్రవారం 29/నవంబర్/2024

www.viswamvoice.com






## నాణ్యమైన బంగారు అభరణాలకు 'వేగ' జ్యువలరీ ప్రత్యేకం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజలకు నాణ్యమైన బంగారు, వజ్ర అభరణాలను అందిస్తూ వేగ విశ్వాసం పొందిందని ఆ సంస్థ యాజమాన్యం వనమా నవీన్, వనమా సుధాకర్ వివరించారు. డిసెంబర్ ఐదవ తేదీన కాకినాడ బాలాజీ చెరువు సెంటర్లో వేగ జ్యూయలర్ షోరూమ్ను ప్రారంభిస్తున్నట్లు వారు చెప్పారు. సినీ నటుడు నందమూరి బాలకృష్ణ, నటి సంయుక్త మీనన్ ఈ వేగ షోరూం ప్రారంభిస్తారని నవీన్, సుధాకర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు గురువారం కాకినాడలోని ఒక ప్రైవేట్ హోటల్లో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షోరూం ప్రారంభం సందర్భంగా కాకినాడ ప్రజలకు ప్రత్యేక రాయితీ ఆఫర్లను బంగారు ఆభరణాలు అందించి సంతోషపరిచాలనే ఉద్దేశంతో ప్రతీ ఆభరణం పైన తగ్గింపు ధరలను ఇస్తున్నట్లు చెప్పారు. తమ వేగ సంస్థ కొత్త ప్రకటన (యాడ్ ఫిల్మ్) విడుదల చేశారు. రానున్న క్రిస్టమస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండుగలతో పాటు వివాహ వేడుకలకు తమ వేగ లో బంగారు అభరణాలను కొనుగోలు చేయాలని నవీన్, సుధాకర్ కోరారు. కాకినాడలో 4వ షోరూం ప్రారంభం సందర్భంగా తరుగును 4.99 శాతం నుండి 11.99 వరకు తగ్గింపు ఉంటుందన్నారు. 35 ఏళ్ల నుంచి ఈ రంగంలో ఉన్నట్లు చెప్పారు. తెలుగువారు అంతర్జాతీయ స్థాయిలో వ్యాపార రంగాలలో రాణించాలని నటుడు బాలకృష్ణ చెప్పడంతో ప్రచారకర్తగా వేగ కు ఎంపిక చేసుకున్నట్లు చెప్పారు. తర్వాత హైదరాబాద్ చందా నగర్లో ప్రారంభిస్తామని నవీన్, సుధాకర్ చెప్పారు.

## కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్కై ఏఐటియుసి ఉద్యమ పోరాటం

**- ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి....**

**- కనీస వేతనాలు 36,500 అమలు చేయాలి**

**- ఏఐటీయూసీ రాష్ట్ర నేత రావులపల్లి రవీంద్రనాథ్ డిమాండ్**




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ కాకినాడ జిల్లా కౌన్సిల్ సమావేశం గురువారం ఉదయం కాకినాడలో స్థానిక స్థానం మూర్తి నగర్ లో గల పి.ఆర్ భవన్లో పెద్ది రెడ్ల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ హాజరయ్యారు. రవీంద్రనాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆప్కాస్ కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, రోజు రోజుకి పెరుగుతున్న నిత్యవసర అధిక ధరలకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం కనీస వేతనాలు 36,500 రూపాయలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, సంక్షేమ బోర్డుని యధావిధిగా కొనసాగించాలని, సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పట్టించుకోవడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని, అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆర్టీసీ, సివిల్ సప్లై హమాలీ, మెడికల్ రంగాల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆయన అన్నారు. పోరాడి సాధించుకున్న 42 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ గా కుదించడం వల్ల పరిశ్రమంలో యూనియన్లు పెట్టుకునే హక్కులు గాని, కనీస వేతనం అమలు కానీ, పనివేళల్ల సమయపాలన సక్రమంగా అమలయ్యే హక్కులను కోల్పోయే పరిస్థితి లేబర్ కోడ్ తీసుకొస్తున్నారని, కార్మికులకు ప్రమాదకరమైన, అతి దుర్మార్గమైన ఈ నాలుగు లేబర్ కోడ్స్లను తక్షణమే రద్దు చేయాలని ఆయన అన్నారు. పాలన మారిన ప్రభుత్వ విధానాలు మారలేదని, కార్మికుల పరిస్థితి పెనం పై నుండి నేరుగా పొయ్యిలో పడ్డ చందంగా మారిందని, గత



ప్రభుత్వానికి కన్నా ఈ ప్రభుత్వం అత్యంత దారుణంగా ఉందని అధికారంలో రాగానే వాలంటరీలను తొలగించారని, ప్రభుత్వం మద్యం అమ్మిన ఎంప్లాయిస్ను తొలగించారని, రాజకీయ కక్ష సాధింపులు చేస్తూ కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి, ఆశ, ఆటో,హమాలీ, మున్సిపల్ పారిశుధ్య కార్మికుల్లో రిటైర్మెంట్ అయినా లేదా సాధారణ మరణం చెందిన వారి స్థానంలో వారి కుటుంబీకులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కే . బోడకొండ, బొబ్బిలి శ్రీనివాసరావు, బొత్స శీను, పప్పు ఆదినారాయణ, కేశవరపు అప్పలరాజు, ఎస్ రామకృష్ణ, వెలుగుబంట్ల శ్రీనివాసరావు, నాయక్, తుపాకుల లక్ష్మీ నారాయణ, కన్నా, బంగారు రాజేష్, రామయ్య, మోహన్, సోంబాబు, అనిల్, అన్నవరం,తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** వెనుక బడిన తరగతుల హక్కుల కోసం, స్త్రీ విద్యా కోసం అహర్నిశలు పోరాడిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో గురువారం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి కూడలి వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. బీసీ సంక్షేమ అధికారి ఎం.లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావం ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే అంటరాని వారికి, అట్టడుగు వర్గాల ప్రజలకు, సాంఘిక న్యాయం కోసం సమాన హక్కుల కోసం సత్యశోధక్ సమాజ్ ను స్థాపించిన గొప్ప వ్యక్తిని అన్నారు. వెనుకబడిన తరగతుల హక్కుల కోసం, స్త్రీ విద్యా కోసం ఆయన అహర్నిశలు పోరాడి అత్యున్నత సేవలు అందించారని ఆయన తెలిపారు. బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. ఆయన దేశానికి అందించిన సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డీ.నాగార్జున, కాకినాడ డివిజన్ సహాయ బీసీ సంక్షేమ అధికారి ముత్యాల సుబ్బారావు, జిల్లా బీసీ సంక్షేమ కార్యాలయ పర్యవేక్షకులు మరియు వసతి గృహా సంక్షేమ అధికారి గోవాల సతీష్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలిండియా నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ విజేతను అభినందించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్:** ఆలిండియా నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ విజేత మందపల్లి శ్రీనివాసరావును గురువారం కాకినాడ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అభినందించారు. ఈ నెల 21నుంచి 23 వరకు పంజాబ్ ఖరార్ లో జరిగిన రైతు బారా యూనివర్సిటీ నిర్వహించిన ఆలిండియా నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో 550 మంది పవర్ లిఫ్టర్స్ పాల్గొనగా ఆంధ్రప్రదేశ్కు చెందిన ఏపీఎస్ఆర్టీసీ సంస్థలో కాకినాడ డిపోలో డ్రైవర్గా పనిచేయుచున్న ఎం.శ్రీనివాసరావు 450 కేజీల విభాగంలో ప్రథమ స్థానంలో నిలచి బంగారు పతకాన్ని సాదించారు. అదేవిధంగా జనవరి 2025లో బెంగుళూరులో జరగబోయే వరల్డ్ వైడ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు కాకినాడ జిల్లా నుంచి ఎంపికైన సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాస కుమార్తో కలిసి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయ స్థాయి లో కాకినాడ జిల్లాకు గుర్తింపు తిసుకు వచ్చిన శ్రీనివాసరావును ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గౌరీ దేవికి చీర సారె సమర్పించిన ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ అలమండ

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీ ఏలేశ్వరం నెయ్యిలి పేటలో నిర్వహిస్తున్న గౌరీదేవి ఉత్సవాల్లో భాగంగా ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య గౌరీ సాంబశివులను దర్శించుకుని అమ్మవారికి 108 రకాల వంటకాలతో చీరా సరేసమర్పించారు. అనంతరం కమిటీ సభ్యులతో ముచ్చటించి మత్స్యకార సంఘ అధ్యక్షులు, కార్యదర్శులు, ఆలయ కమిటీ సభ్యులని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గౌరీ సాంబశివుల నిమజ్జన కార్యక్రమం డిసెంబర్ 14వ తేదిన జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అలమండ దుర్గాప్రసాద్, కటకం కిరీటి బాబు, బూరెల సత్తిబాబు, చల్లా గణేష్,బోధ చిరంజీవి, బెల్లాన శీను, కడిమిశెట్టి వాసు, జామి ఆదినారాయణ, బూడి సూరిబాబు,తురోతు సత్యనారాయణ, రాజారావు, ఉడతల రమణారావు, అలమండ పెద్ద చలమయ్య, ప్రభాకర్ రావు,జోగా వెంకటరమణ, పైల వాసు, జోగా వెంకటరమణ, ఆంబోతు రామారావు,తూరోతు గుర్రయ్య, గణపతి,మరియు విశ్వహిందూ పరిషత్ సభ్యులు సిహెచ్ మల్లేశ్వరి, శైలజ, ఈశ్వరి, సుధ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన





**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రోడ్డు ఆక్సిడెంట్ లు తగ్గించాలనే ఉద్దేశంతో కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు మేరకు మరియు కాకినాడ డీఎస్పీ రఘు వీర్ విష్ణు పర్యవేక్షణలో, కాకినాడ ట్రాఫిక్ 1&2 ఇన్స్పెక్టర్లు యన్ రమేష్, డి రామారావు మరియు టిఎస్ఐ వెంకటరత్నంతో విద్యార్థులకు అవగాహన కల్పించారు . స్థానిక వెంకట నగర్, రామ్ కోస వద్ద ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ విద్యార్థులకు, ట్రాఫిక్ నియమ నిబంధనలపై, హెల్మెట్ వాడకం పైన మరియు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించినారు. ప్రస్తుతం జరుగుతున్నా సైబర్ నేరాలు మరియు 1930 కాల్స్ యొక్క ఉపయోగాలు గురించి (ఆన్లైన్ మోసాలు, పేక్ లోన్ మోసాలు, ఆన్లైన్ లో జాబ్స్ /వర్క్స్, డిజిటల్ అరెస్ట్) మరియు "112 కాల్" యొక్క ఉపయోగాలు గురించి వీడియో రూపములో విద్యార్థిని, విద్యార్థులకు తెలియచేసారు అనంతరం ట్రాఫిక్ రూల్స్ పై అవగాహనలో భాగంగా మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ఈ విషయమై తమ కుటుంబ సభ్యులకు మరియు తల్లితండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వలన జరుగు ప్రమాదములు, నష్టాలు గురించి వివరించారు. జీబ్రా లైన్స్ లేని ప్రదేశములలో రోడ్డు ను ఏవిధంగా దాటాలి, ట్రాఫిక్ సిగ్నల్స్ వలన ఉపయోగములు వంటివి ట్రాఫిక్ నియంత్రణలు తెలియ చేశారు. వాహనములను అతి వేగముగా నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## కులమతాలకు, పార్టీలకు సంబంధం లేకుండా సేవలు అందిస్తున్న జమాల్ ఖాన్

**- ఇంట్లో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి నేనున్నాను అంటూ ఆర్థిక సాయం అందిస్తున్నారు జమాల్ ఖాన్**




**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు డివిజన్ పరిధి లోని ఏ గ్రామంలో ఏ కారణం చేతైనా కులాలకు మతాలకు పార్టీలకు సంబంధం లేకుండా ఎవరు మరణించిన వారి కుటుంబానికి నేనున్నాను అంటూ వారు అంత్యక్రియ లకు గాని వారి కుటుంబ పోషణకు గాని సంబంధించి అక్షరాల ఐదువేల రూపాయలను జమాల్ ఖాన్ ట్రస్ట్ ద్వారా ఆయుర్వేద డాక్టర్ జమాల్ ఖాన్ గారు అందించడం జరుగుతుంది. అందులో భాగంగా కూనవరం మండలం చేపల బజారుకు చెందిన ఓడరేవు నూకమ్మ (60) చనిపోయింది. గోదావరిలో చేపలు పట్టడం వారి వృత్తి భర్త చేపలు పట్టి భార్యకు చేపలు ఇస్తే అవి అమ్ముకొని వస్తే ఆ రోజు గడుస్తుంది ఆమె లేని పరిస్థితుల్లో రెక్క ఆడితే డొక్కా నిండని పరిస్థితిలో ఆ బజారు పెద్దలు విషయాన్ని జె కే టెస్టు సిబ్బందికి తెలియచేయడం తో వారి వెంటనే స్పందించి జమాల్ ఖాన్ దృష్టికి తీసుకువెళ్ల గా వారు ఈరోజు ఆమె భర్తకు అప్పారావు 5000/- రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఇదే క్రమంలో గొట్టాల కుసుమ కుమారుడు గొట్టాల జోగారావు(40) మూడు నెలల క్రితం మరణించాడని ఆమె పరిస్థితి కూడా బాగోలేదని అక్కడే నివసిస్తున్న తెలుగుదేశం నాయకులు చెలికాని ఉమా మహేశ్వరరావు, భార్య చెలకాని వెంకటలక్ష్మి జమాల్ ఖాన్ దృష్టికి తీసుకువెళ్ల గా ఆయన వెంటనే స్పందించి ఆమెకి కూడా 5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఎక్కడ ఏ ఆపద ఉన్న ఎవరికి ఎటువంటి సహాయం కావాలన్నా ఆయన దేవుడు లా మనందరికీ అన్ని విధాల సాహస కార్యాలు అందిస్తున్నారు అలాంటి వ్యక్తిని మనం ఎంతగానో రుణపడి ఉన్నాము అందుకుగాను ఆయనను మన ప్రాంతానికి వారిని సాదరంగా ఆహ్వానించి వారికి చిరు సన్మానం లాంటి కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని మండల దళిత నాయకుడు మోతుకూరి వెంకన్న (మెకానిక్) అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పొడియాం అప్పారావు, ఎస్ సి సెల్ అధ్యక్షుడు సిహెచ్ రాము, ఏనుపెళి రామారావు, జాలారుల కుల పెద్ద సత్య రావు ట్రస్ట్ సభ్యులు సూఫీ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, జాలరి యువత పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన




**కాకినాడజిల్లా (పటవల), విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లాలో విద్యార్థిని, విద్యార్థులలో మరియు ప్రజలలో సైబర్ నేరాల గురించి చైతన్యం తీసుకురావడానికి, కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కాకినాడ డిఎస్పి రఘువీర్ విష్ణు ఆధ్వర్యంలో పటవల పైడా కాలేజ్ విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చైతన్య కృష్ణ, కోరంగి ఎస్ఐ,సిబ్బంది పాల్గొన్నారు.

1) డిజిటల్ అరెస్ట్, 2) స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, 3) ఎంప్లాయిమెంట్ ఫ్రాడ్, 4) కే వైసీ ఫ్రాడ్స్. వివిధ సైబర్ నేరాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీడియోలు మరియు పోస్టర్లు చూపించారు.ఇవి వాట్సాప్ గ్రూపులు మరియు ఇతర ప్లాట్ఫారమ్ల ద్వారా సోషల్ మీడియాలో ప్రసారం చేయబడతాయని తెలియజేశారు.

## జీడి పిక్కల కార్మికులు వినూత్న నిరసన



**ఏలేశ్వరం, విశ్వ వాయిస్ న్యూస్:** మండలంలోని చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికులు మూసివేసిన ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని కోరుతూ గురువారం సాష్టాంగ నమస్కారాలతో వినూత్నంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రత్తిపాడు మండల కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఫ్యాక్టరీని నమ్ముకుని పనిచేస్తున్న 409 మంది కార్మికులు ఫ్యాక్టరీని మూసేయడం వల్ల ఉపాధి కోల్పోయారన్నారు. ఎక్కడికి పోవాలా తెలియక కార్మికులు ఫ్యాక్టరీ ముందే గత 13 రోజులుగా అనేక విధాల ఆందోళనలు చేపడుతున్న యాజమాన్యం గాని ప్రభుత్వం గానీ కనీస చర్యలు చేపట్టక పోవడం దురదృష్టకరమన్నారు. ఆందోళన చేస్తున్న కార్మికులను సిఐటియు గొల్లప్రోలు మండల కార్యదర్శి ఓరుగంటి సందేశ్వర రావు కలిసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అని శెట్టి వీరబాబు, కె.చక్రధర్, ఎం.చంటి, సిహెచ్ గోవింద్,ఎస్ విజయ లక్ష్మి, టి.దేవి, బి అన్నపూర్ణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మికులు ఉన్నారు.



## పూలేకు కాంగ్రెస్ నివాళి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆధునిక భారత సామాజిక విప్లవోద్యమ పితామహులు జ్యోతిరావు పూలే 134వ సంస్మరణ సందర్భంగా స్థానిక గోదావరి గట్టు దగ్గర గల పూలే విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన పలువురు ఘనంగా నివాళులర్పించారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.టి.కె విశ్వేశ్వర రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, పిసిసి అధికార ప్రతినిధి కొవ్వూరి శ్రీనివాస్,బిల్డర్ బాబీ తదితరులు గురువారం ఉదయం పూలమాలలు వేసి నివాళులర్పించారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, ముఖ్యంగా బలహీన వర్గాల విద్యకు పూలే అధిక ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. అటువంటి మహనీయుడు అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు.



## టిటిడి చైర్మన్ నాయుడుకి అభినందనలు తెలియజేసిన నీరుకొండ

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన బిఆర్ నాయుడుని రాజానగరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి మర్యాదపూర్వకంగా కలిసారు.

గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాజమ హేంద్రవరం విచ్చేసిన టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి, అభినందనలు తెలియజేస్తూ,తాజా పరిణామాలపై కొద్దిసేపు ముచ్చటించారు.



# శ్యామలానగర్ లో వైభవంగా సాయి సత్యవ్రతములు

- ఘనంగా శ్రీ సమర్థ సద్గురు సాయినాథ మందిరం 23వ వార్షికోత్సవం
- వ్రతాల్లో 550మంది మహిళలు - దర్శనానికి పోటెత్తిన భక్తజనం








**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక శ్యామలనగర్ శ్రీలక్ష్మీ గణపతి స్వామి,శ్రీఉమా మహేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ సమర్థ సద్గురు సాయినాథ మందిరం 23వ వార్షికోత్సవ సందర్భంగా గురువారం ఉదయం 550 మంది మహిళలతో సాయిసత్య వ్రతములు అంగరంగ వైభవంగా నిర్వహించారు.మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ వ్రతాన్ని ఆచరించి విశేషంగా పూజలు నిర్వహించి సాయిబాబా ఆశీర్వాదం అందుకున్నారు. సూరవరపు రామారావు, రాజ్యలక్ష్మి వారి కుమారుడు సూరవరపు సుబ్బారావు, శ్రీనివాస్ దంపతులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 12:00 వరకు కన్నుల విందుగా జరిగాయి శ్రీ షిరిడి సాయి సేవా ఆశ్రమం తరపున డాక్టర్ సి వి నరసింహారావు,వాసిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ, ఉప్పులూరి రామారావు,అకర నరసింహారావు శ్రీనివాసరావు తదితరు పెద్దలు వ్యాఖ్యానంతో సాయి వ్రతములు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. బురుసు శ్రీనివాస్ భక్తులకు రైతులకు ఈ సందర్భంగా స్వాగతం పలికారు. పెద్దఎత్తున భక్తులు వచ్చి బాబావారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సూరవరపు శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ శ్రీ సమర్థ సద్గురు సాయినాథ మందిరం 23వ వార్షికోత్సవ సందర్భంగా ఉదయం నుంచి 550మంది మహిళలకే సత్యసాయి వ్రతాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మా తండ్రి సూరవరపు రామారావు 23ఏళ్ళక్రితం దీన్ని నిర్మించారని,ఆ బాబా అవకాశం ఇవ్వడంతో నిర్మించే అదృష్టం కల్గిందన్నారు.మా కుటుంబ సభ్యులు, మా తండ్రి రామారావు, మా సోదరుడు సుబ్బారావు, బొరుసు శ్రీనివాస్, అంజిబాబు, తదితర కమిటీ వారంతా దిగ్విజయంగా ఈ కార్యక్రమాన్ని జరిపిస్తున్నారని తెలిపారు. వాసిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యాన ఈ సత్యసాయి వ్రతాలు జరుగుతున్నా యన్నారు. అందరూ వచ్చి బాబా దర్శనం చేసుకుని ఆయన కృపకు పాత్రులు కావాలని కోరారు. బొరుసు శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ సమర్థ సద్గురు సాయినాథ మందిరం 23వ వార్షికోత్సవ సందర్భంగా సూరవరపు రామారావు,కుమారులు సుబ్బారావు, శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచితంగా సాయిసత్య వ్రతాలు జరుగుతున్నాయని తెలిపారు. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వస్తిస్తున్నారని తెలిపారు. డాక్టర్ సి.వి నరసింహారావు, వాసిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ, తదితర పెద్దలు ఈ కార్యక్రమాన్ని జరిపిస్తున్నారని తెలిపారు.ప్రతియేటా ఇలాగే నిర్వహిస్తున్నారని,భక్తులు పెద్దఎత్తున వచ్చి దర్శించుకుంటున్నారని వివరించారు

# తండ్రి బాటలో తనయుడు ఆదర్శంగా జన్మదిన వేడుకలు

- పెంటగట్ల పవన్ కళ్యాణ్ 3వ జన్మదిన వేడుకల్లో పిల్లలుకు నోట్ బుక్స్,స్కూల్ కిట్స్ పంపిణీ



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** మణి అన్న బ్లడ్ ఆర్మీ సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పెంటగట్ల మణి కుమార్ ఆధ్వర్యంలో పెంటగట్ల పవన్ కళ్యాణ్ 3వ జన్మదిన వేడుకలు సందర్భంగా కోండ గుంటూరు గ్రామంలో మండల ప్రాధమిక ఉన్నత పాఠ శాలలో పిల్లలుకు నోట్ బుక్స్,పెన్నులు, పెన్సిల్, స్కేల్,రబ్బర్ల ,ప్యాడ్ స్కూల్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కోండగుంటూరు పంచాయతీ దగ్గర ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పిల్లలుకు పలకలు, కనికలు,స్కూల్ కిట్స్, అందజే యడం జరిగింది. ఉపాధ్యాయలు, స్కూల్ విద్యా ర్థులు పెంటగట్ల పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ కార్యక్ర మంలో యార్లగడ్డ నరేష్, గిరజాల శ్రీనివాస్, పెంటగట్ల అజాయ్,వీధి అమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దోసకాయలపల్లి పిహెచ్సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ప్రశాంతి

-వైద్య సేవలు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** క్షేత్రస్థాయి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో సిబ్బంది అందు బాటులో ఉండి ప్రజలకి మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. గురువారం కోరుకొండ మండలం దోసకాయలపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పి ప్రశాంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిహెచ్సికి వైద్య సేవలు నిమిత్తం వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. పిహెచ్సిలో అందు బాటులో ఉన్న ఏఎన్ ఎంలు ఎందుకు ఉన్నారో వివరాలు అడిగి తెలుసుకుని, గ్రామాల ఎంత మంది గర్భిణీలు,బాలింతల వివరాలు తెలుసుకున్నారు, వారికి అందిస్తున్న వైద్య, అనుబంధ సేవలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లడుతూ ప్రభుత్వాలు ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడం కోసం తగిన మౌలిక వసతులు కల్పించడం, తదనుగుణంగా అధునాతన వైద్య పరికరాలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల్లో గర్భిణీ స్త్రీలకు నార్మల్ డెలివరీ అయ్యేందుకు తగిన సూచనలను సలహాలతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. కొందరు ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స కోసం సిఫార్సు చేస్తున్నట్లు తమ దృష్టికి రావడం జరిగిందని, పిహెచ్సిలో పనిచేసే ఉద్యోగుల పనితీరు పర్యవేక్షణా బాధ్యత డాక్టర్లపైన ఉందన్నారు.ప్రతి డెలివరీ కేసు ను మొదటి నుంచి పర్యవేక్షణా చెయ్యడం, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

హెచ్సీలో రికార్డులను పరిశీలించి, వివరాలు అడిగి తెలు సుకున్నారు. వైద్య సేవలు నిర్లక్ష్యం చేసినట్లయితే ఉపేక్షించేది లేదని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారి డా వి. కోటేశ్వరరావు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీలు క్రైస్తవంలోకి మతం మారితే రిజర్వేషన్లు కోల్పోతారని సుప్రీంకోర్టు తీర్పు దారుణం

- దేశంలో అన్ని మతాలు, కులాలకు అండగా నిలిచేది కాంగ్రెస్
- 2029లో రాహుల్ ప్రధాని.. వైఎస్ షర్మిళ సిఎం కావాలి..
- ద్కైవ సేవకుల సదస్సులో డిసిసి అధ్యక్షుడు డా.టీ.కే విశ్వేశ్వరరెడ్డి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** దేశంలో అన్ని మతాలు, కులాలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, కాంగ్రెస్ పార్టీ దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉంటేనే ఆయా వర్గాల సంక్షేమం సాధ్యమవు తుందని తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. టీకే ఆధ్వర్యంలో స్థానిక ఎపి పేపర్మిల్లు ఎదురుగా ఉన్న కృష్ణసాయి కళ్యాణ మండపంలో గురువారం ద్కైవ సేవకుల సదస్సును నిర్వహించారు. పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు.టీకే మాట్లాడుతూ 2029 ఎన్నికల్లో దేశానికి రాహుల్ గాంధీ, రాష్ట్రానికి తొలి మహిళా ముఖ్యమంత్రిగా పిసిసి అధ్యక్షురాలు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మానస పుత్రిక వైఎస్ షర్మిళారెడ్డిని చేయడానికి క్రైస్తవులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఎస్సీలు క్రైస్తవంలోకి మతం మారితే రిజర్వేషన్లు కోల్పోతారని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం దారుణ మన్నారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ద్కైవ సేవల కులందరూ ఐక్యంగా ముందుకు వస్తే తాము ఉద్య మానికి సహకరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు నిలుపుదల చేయడానికి ఎవరికి అధికారం లేదన్నారు. డిసెంబర్ నెలలో రాజమహేంద్రవరంలో పిసిసి అధ్యక్షురాలు షర్మిళారెడ్డి, బ్రదర్ అనిల్ను ముఖ్య అతిథులుగా పిలిచి భారీ ఎత్తున క్రిస్మస్ వేడుకలను నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. షర్మిళ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడితే షర్మిళమ్మ రాజ్యం వస్తుందని, క్రైస్తవుల కోరికలు, సమస్యలు అన్ని పరిష్కారం అవుతాయన్నారు. కాంగ్రెస్ నాయకుడు జాలా నటరాజ్ గత వారం రోజులుగా రెవరెండ్ ప్రతాప్ సిన్హా సహకారంతో ద్కైవ సేవకుల సమా చారాన్ని సేకరించి ఈ సదస్సు విజయవంతం కావడనికి సహకరించారని కృతజ్ఞతలు తెలిపారు. మార్టిన్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిరదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే క్రైస్తవుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. వైఎస్ఆర్ తనయ షర్మిళను ముఖ్యమంత్రిగా చేయడానికి అందరూ కాంగ్రెస్ పార్టీకి మద్ధతుగా నిలవాలని కోరారు. ఇంకా సమావేశంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారద, ద్కైవ సేవకులు ఎం.ఎస్తేర్, తూర్పు గోదావరి జిల్లా పాస్టర్స్ వైస్ ప్రెసిడెంట్ బిషప్ బి.నవీన్ కుమార్,రీజనల్ చ్కెర్మన్ (కొవ్వూరు)బిషప్ కె.జోసెఫ్, రెవరెండ్ కె.మధు, కాంగ్రెస్ రూరల్ కోఆర్డినేటర్ తాడాల కొండరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ద్కైవ సేవకులకు ఆత్మీయ విందు ఇచ్చారు.

# గ్రామీణ హౌసింగ్ కాలనీ ఇళ్లకు పదిలక్షల వ్యయం పెంచి మంజూరు చేయాలి

ఆదివాసీ జేఏసీ, పారా లీగల్ వాలంటీర్స్ డిమాండ్

**దేవీపట్నం,విశ్వం వాయిస్ న్యూస్:** గ్రామీణ హౌసింగ్ కాలనీ ఇళ్లకు పదిలక్షల వ్యయం పెంచి మంజూరు చేయాలి అని పారా లీగల్ వాలంటీర్,ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లంశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.తెల్లంశేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీ పట్నం మండల పరిధిలో గతంలో 161 గ్రామీణ హౌసింగ్ కాలనీ ఇల్లు మంజూరయ్యాయి. అందులో 44 ఇల్లు అసలు పూర్తికానివి. 71 ఇల్లు గోతులతో ఉన్నవి,10 ఇల్లు పునాది కట్టుకున్న వారు ఉన్నారు.11 ఇల్లు స్లాబ్ లేకుండా ఉన్నరన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న గ్రామీణ హౌసింగ్ కాలనీ ఇల్లు కి ఒక్కొక్క ఇంటికి రెండు లక్షల పదివేలు మంజూరు చేయడంతో ప్రస్తుతం మెటీరియల్ చార్జీలు,ట్రాన్స్పోర్ట్ చార్జీలు పెరగటం వలన ప్రజల ఆర్థిక పరిస్థితులు వలన గ్రామీణ హౌసింగ్ కాలనీ ఇల్లు పూర్తిగా నిర్మాణం చేయలేకపోతున్నా రన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదికన గ్రామీణ హౌసింగ్ కాలనీలకు ఒక్కొక్క ఇంటికి 10 లక్షల రూపాయలు చొప్పున మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.2016 సంవత్సరంకి సంబంధించి 2021 సంవత్సరంకి సంబంధించి 2022 సంవత్సరంకి సంబంధించి ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ ఇల్లు ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం సర్వే చేయడం



జరిగిందని దేవీపట్నం హౌసింగ్ ఏఈ రాజు తెలియజేశారు. పివిటిజి హౌసింగ్ కాలనీ ఇల్లు 2023,2024 సంవత్సరానికి గాను 143 జన్మన్ పథకం ద్వారా మంజూరయ్యాయి అన్నారు. 2024, 2025 సంవత్సరానికి గాను 89 జన్మన్ పథకం ద్వారా ఇల్లు మంజూరయ్యే అన్నారు.మొత్తం జన్మన్ పథకం ద్వారా 232 మంజూరయ్య రన్నారు. మరో పక్కన చిన్నారి గండి అర్ అండ్ ఆర్ కాలనీ పెనికిలపాడు గ్రామం మూలమెట్ట,వీధి మెట్ట వీధి లో 2013,2014 సంవత్సరంలో జీవో నెంబర్ 23 జారీ చేసి 12 మందికి ఆర్ అండ్ ఆర్ కాలనీ ఇల్లు మంజూరైనవి కానీ నేటికీ పునాది దశలోనే ఉన్నాయన్నారు. మరల ఇదే చిన్నారి గండి ఆర్ అండ్ ఆర్ కాలనీలో 38 మందికి కొత్తగా హౌసింగ్ కాలనీలో మంజూరయ్య రన్నారు. కావున ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన మంజూరైన కాలనీ ఇల్లు నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్,ఆదివాసీ జేఏసీ దేవీ పట్నం మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరావు, డిస్టిక్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంప చోడవరం పారా లీగల్ వాలంటీర్,దేవీ పట్నం బీజేపీ మండల అధ్యక్షుడు,ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,బిజెపి దేవీపట్నం ప్రధాన కార్యదర్శి కుండ్ల సాయి రామ్ రెడ్డి,టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడిపూడి భాను శంకర్ రెడ్డి, బీ.జే. వై.ఎం.దేవీపట్నం మండల అధ్యక్షుడు నడిపూడి గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నరన్నారు.

# అయినవిల్లి మండలం చింతనలంక
# జాంబవుల పేటలో అగ్నిప్రమాదం

**కోనసీమ జిల్లా, విశ్వం వాయిస్ న్యూస్:** డా. బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా... ప్రమాదంలో ఆరు ఇళ్లు దగ్ధం.. నిరాశ్రయులైన ఆరు కుటుంబాలు.. సుమారు 25 లక్షల ఆస్థినష్టం సభవించినట్లు అంచనా.. సవరపు సుబ్బారావు, సవరపు నాగూర్, ముమ్మిడివరపు వెంకట్రావు, సవరపు రత్నం, సవరపు సోమరాజు, కొల్లు దుర్గ లకు చెందిన ఇళ్లు పూర్తిగా అగ్నికి ఆహుతి.. విద్యుత్ స్థభం వద్ద షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదం సంభవించిదని తెలుపుతున్న స్థానికులు. స్థంభం ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉందని విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోలేదని గ్రామస్థుల ఆరోపణ.. కట్టుబట్టలతో సహా, నగదు, విలువైన వస్తువులు కాలిపోవడంతో కన్నీరు, మున్నీరవుతున్న కుటుంబాలు..



# సైబరు మోసాలు, గంజాయి అక్రమ రవాణపై ఉక్కుపాదం
## విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి

**విజయనగరం, విశ్వం వాయిస్ న్యూస్:** వార్షిక తనిఖీల్లో భాగంగా నవంబరు 28న జిల్లాలోని బుదరాయవలస పోలీసు స్టేషన్ను చీపురుపల్లి డిఎస్పీ కార్యాలయాన్ని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి, సందర్శించి, సిబ్బంది పనితీరును పరిశీలించి, రికార్డులు, సిడీ ఫైల్స్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, తదితర అంశాలపై చర్చించారు



# మల్లంపల్లి మండలం ప్రకటిస్తూ జి. వో. విడుదల
## రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు మల్లం పల్లి మండల ప్రజలకు శుభాకాంక్షలు.



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం మల్లం పల్లి మండలం ప్రకటిస్తూ జి.వో విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఎన్నికల సమయంలో టిపిసిసి అధ్యక్షుడి హెూదాలో పాదయాత్ర సందర్భంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మల్లం పల్లి ప్రజల ఆకాంక్షను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే మల్లం పెల్లి రెవెన్యూ మండలం గా సంపూర్ణమైన జీవో విడుదల చెయ్యడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గత ప్రభుత్వం ఎన్నికల ముందు ఓట్ల కోసం మండలం చేస్తా అని ఓట్ల అయిపోయినక మర్చిపోయిన పరిస్థితులు ఉన్నాయి కానీ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదు అని నిరూపించడానికి ఇదే నిదర్శనం అని ఈ జీవో ములుగు నియోజక వర్గం లోని గ్రామాలతో నూతన రెవెన్యూ మండలం గా ఏర్పాటు చేయబోతున్నాం అని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి సహకరించిన ఇంచార్జీ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ నూతన మల్లం పెల్లి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

# పలు కుటుంబాలను పరామ ర్శించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి







**అనపర్తి, విశ్వంవాయిస్ న్యూస్** రంగంపేట మండలం దొడ్డిగుంట గ్రామానికి చెందిన అడబాల సత్యనారాయణ ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి వారి వెంట తాడి సంజీవ్ రావు, ఎంపీటీసీ మడికి లక్ష్మీ వెంకట్రావు, వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షుడు తోట వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ పంట వీరబాబు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, అడబాల సత్య నారాయణ, అడబాల చక్రరావు, అడబాల వీరబాబు, పంట బ్రహ్మాజీ, మాజీ ఎంపీటీసీ వారా భాస్కరరావు, తోట వెంకన్న తదితరులు వైఎస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. బిక్కవోలు మండలం కాపవరం గ్రామానికి చెందిన గ్రామ నౌకరు డోకుబుర్ర సూరయ్య ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనపర్తి నియోజక వర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి వారి వెంట సర్పంచ్ సత్యంశెట్టి వెంకటరమణ, ఎంపీటీసీ మారెళ్ళ భీష్ముడు, ఉపసర్పంచ్ పోసిన గోపాలకృష్ణ, మాజీ ఎంపీటీసీ నిడదవోలు శ్రీనివాస్, వార్డ్ మెంబర్ సత్యంశెట్టి శ్రీను, వార్డు మెంబర్ డోకుబుర్ర ముసలమ్మ, పిండి నాని, బత్తిన సూరిబాబు, సలాది దొరబాబు, తోట రాంబాబు, డోకు బుర్ర లాజర్, బత్తిన ఏకోబు, మిరియాల అన్నమ్మ, దొండపాటి తాటికొండ, డోకుబుర్ర చిన్న వెంకన్న తదితరులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థల గణన కార్యక్రమంలో
# ప్రతి వ్యాపారవేత్త పాల్గొనాలి
## రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రేపటి నుండి ప్రారంభం కానున్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థల గణన కార్యక్రమంలో ప్రతి వ్యాపారవేత్త పాల్గొనేలా అవగాహన కల్పించాలని ఆ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం సచివాల యం లోని తన కార్యాలయంలో మంత్రి రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మద్యతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జోనల్ మేనేజర్లు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్లు ఈ సర్వే కార్యక్రమంలో కీలక పాత్ర పోషించాలని సూ చించారు. ఆయా జిల్లాలలోని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్లు జిల్లా కలెక్టర్లకు సర్వేకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేయాలని సూచించారు. సర్వేకి సంబంధించి జిల్లా స్థాయిలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో తగిన ప్రచారం కల్పించాలని ఆయన సూచించారు. వ్యా పారులు, సేవారంగం, తయారీ రంగంలో ఉన్న అన్ని రకాల వ్యాపార వర్గాలు ఉద్యం రిజిస్ట్రేషన్ చేసుకోనేలా ప్రోత్స హించాలని మంత్రి శ్రీనివాస్ కోరారు. ఈ ఉద్యం రిజిస్ట్రేషన్ ను పాన్ కార్డు ఉన్నవారు, పాన్ కార్డు లేనివారు నమోదు చేసుకోవచ్చని, వ్యాపా రంగంలో ఉన్న అన్ని వర్గాల వారు ఈ రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్స హించాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి కార్యక్రమాలను, సొంత వ్యాపారాలను అభివృద్ధి దిశగా నడిపిం చేందుకు అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. ఉద్యం రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వా రా ఆయా వర్గాలకు ప్రభుత్వం నుండి కలిగే ప్రయోజనాలను ఎప్పటికప్పుడు తెలియ జేయడానికి ఈ గణన కార్యక్రమం ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు. ఉద్యం రిజిస్ట్రే షన్ చేసుకున్న వారికి రుణ సౌకర్యం, మార్కెటింగ్ పై అవగాహన పెం చేందుకు, నైపుణ్య పెంపుకు సంబందించిన అన్ని అంశా లపై ఎప్పటికప్పుడు తగిన సమాచారం అందిం చడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఎం ఎస్ ఎం ఈ కార్పొరేషన్ ఇ.డి జి సుదర్శన్ తోపాటు ఆశాఖ అధికారులు, కేపీఎంజీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

### పూలే అంబేద్కర్ ఆశయ సాధన కోసం
# కృషి చేసే వాళ్ళకి అండగా ఉంటా





- ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
- మహాత్ములను స్మరించడమేకాదు ఆశయాలు నెరవేర్చాలి
- పూలే 134 వ వర్ధంతి సభలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
- పూలే, అంబేద్కర్ భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేస్తాం
- ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలలో ఐక్యతతోనే హక్కుల సాధన పలువురు వక్తల సూచన

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సమాజం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల జయంతి వర్ధంతి నివాళులు మాత్రమే కాక వారి ఆశయ సాధన కోసం పనిచేయడమే నిజమైన నివాళి అని రాజమండ్రి అర్బన్ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఉదయం స్థానిక గోదావరి గట్టు మీద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి గజమాలను వేసి నివాళులర్పించారు. పూలే సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి స్వర్ణాంధ్ర నిర్వాహకులు గుబ్బల రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వాసు మాట్లాడుతూ పూలే అంబేద్కర్ ఆలోచన విధానంతో అన్ని వర్గాలను కలుపుకుని తాను ముందుకు వెళున్నట్లు చెప్పారు. పూలే అంబేద్కర్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అత్యంత సుందరంగా నగరవాసులకు అందిస్తామన్నారు. పూలే అంబేద్కర్ ఆశయ సాధన కోసం పని చేసే వారికి తన సహకారం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. సభాధ్యక్షులు గుబ్బల రాంబాబు మాట్లాడుతూ పూలే సామాజిక చైతన్య వేదిక కోసం జీవితాన్ని త్యాగం చేసిన నైనాల కృష్ణారావు తెలుగు రాష్ట్రాల్లో తొలి పూలే విగ్రహ నిర్మాణానికి కృషిచేసిన వారందరూ అభినందనీయులు అన్నారు. మరో అతిథి ఏపీ ఈపీడీసీఎల్ సూపరిడెంట్ ఇంజనీర్ కే తిలక్ కుమార్ మాట్లాడుతూ బహుజనులు ఐక్యంగా ఉండి తమ హక్కులు సాధించుకోవాలన్నారు. విద్య మానవ అభివృద్ధికి కీలకమన్న అంబేద్కర్ పూలే ఆలోచనలతో సమాజంలో దళిత బహుజనులు అభివృద్ధి వైపు నడవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన నగర ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ, ఆర్యాపురం బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు, సెంట్రల్ జైలు వైద్యాధికారి డాక్టర్ పి.కోమల డాక్టర్ అనసూరి పద్మలత, మొఖమాటి సత్యనారాయణ,మార్గాన్ని సత్యనారాయణ, నల్లం శ్రీను, కాసి నవీన్ కుమార్, డాక్టర్ కొమ్మ శ్రీనివాస్, కడియాల గోపాలకృష్ణ , దాలిపర్తి వేమన, కొప్పిశెట్టి నారాయణ మూర్తి, మార్గాన్ని చంటిబాబు, బొత్స రమణ, వెలుగు కుమారి, కేకే సంజీవరావు ,,అజరపు రమేష్ ,రవి యాదవ్, బొర్రా చిన్ని ,సాయి, విజ్జిన మధు, కోరుకొండ చిరంజీవి గుత్తుల బుల్లి, దితరుల తో పాటు పలువురు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూలే 134వ వర్ధంతి కార్యక్రమ ఏర్పాట్లను పూలే సామాజిక చైతన్య వేదిక కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం
## - బాల్య వివాహ ముక్త్ భారత్" క్యాండిల్ ర్యాలీలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి,కలెక్టర్, న్యాయవాదులు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, చిన్న వయస్సులో వివాహం చేయడం వల్ల బాలికల విద్య, ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణం “నుంచి పుష్కర్ ఘాట్ వరకు”బాల్ వివాహ ముక్త్ భారత్”జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి గంధం సునీత మాట్లాడుతూ “బాల్ వివాహ ముక్త్ భారత్” జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హైకోర్టు సూచనలతో జిల్లాలో బాల్య వివాహాల వలన కలిగే అనర్ధాలపై విస్తృత ప్రచారం లో భాగంగా నిర్వహించడం జరిగిందన్నారు. బాల్యవివాహాలు నిరోధించే విధంగా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అందులో భాగంగానే అంగన్వాడి, ఆశ, మహిళా పోలీసులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామ న్నారు. 18సంవత్సరాల లోపు ఆడపిల్లలకు, 21సంవత్సరాల లోపు మగ పిల్లలకు వివాహం చేస్తే చట్టరీత్యా నేరమని వారి వివాహానికి పాల్పడిన వారికి రెండు సంవత్సరాలు వరకు శిక్ష పడుతుందన్నారు. బాల్యంలో వివాహాలు చేయడం వలన వారి ఆరోగ్యం పాడవడంతో పాటు వారి కుటుంబ పరిస్థితులు మంచి స్థితిలో చేరుకోలేని విధంగా ఉంటాయన్న ఉద్దేశంతో 2006లో బాల్యవివాహాల నిరోధిక చట్టాన్ని తీసుకు రావడం జరిగిందని పేర్కొన్నారు. బాల్య వివాహాలు చేస్తున్నట్లు ఎక్కడైనా సమాచారం ఉన్నట్లయితే వాటిని నిరోధించే విధంగా వెంటనే గ్రామ స్థాయి అడ్మినిస్ట్రేషన్ అధికారికి గాని, జిల్లా స్థాయిలో కలెక్టర్ కు గాని సమాచారాన్ని అందించా లన్నారు. బాల్య వివాహాలు జరుగుతున్న సమాచారం మీ దృష్టికి వచ్చిన వెంటనే మాకు సమాచారం అందిస్తే మా పరిధిలో పారా లీగల్ వాలంటీర్లు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా ఆ బాల్యవివాహాలను నిరోధించి వారికి రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ “బాల్ వివాహ ముక్త్ భారత్” ప్రచారం ద్వారా దేశాన్ని బాల్య వివాహ రహితంగా మార్చడంపై కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారం భించిందన్నారు. జిల్లాలో లీగల్ సర్వీస్ అథారిటీ,జిల్లా అడ్మినిస్ట్రేషన్ సమన్వయంతో జిల్లాస్థాయి కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. బాల్యవివాహాలు దేశంలో గ్రామంలోని పట్టణంలోనూ జరగకూడదనేది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి కుటుంబంతో నాకు సమాజంలో, గ్రామాల్లో పట్టణంలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. బాల్యవివాహాల నిరోధక చట్టాన్ని 2006 సంవత్సరంలో తీసుకొచ్చినప్పటికీ అక్కడక్కడ బాల్య వివాహాలు జరగటం వారికి రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క బాల్యవాహం నమోదు కాకూడదని లక్ష్యంతో జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖ,విద్య, జి ఎస్ డబ్ల్యూ, రెవిన్యూ, పంచాయతీ, న్యాయశాఖ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేస్తున్నామన్నారు. బాల్యవివాహాలు ఒక సాంఘిక దురాచారం అని, బాల్య వివాహాలు కారణంగా బాలిక విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధిలపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. బాలివాహాలు చర్చిలు, దేవాలయాల్లో జరిగేటప్పుడు సంబంధిత నిర్వాహకులు వెంటనే మహిళా శిశు సంక్షేమ శాఖ, తాసిల్దార్ తెలియజేస్తే ఆ వివాహాన్ని మనం నిరోధించ గలుగుతామన్నారు. తెలియ జేయాలన్నారు. 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు వివాహం చేయవద్దని , వారు బాగా చదువుకొని భవిష్యత్తులో వారి లక్ష్యాన్ని సాధించేందుకు మనందరం సహకరిద్దామని కలెక్టర్ అన్నారు. ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో సహాయ సహకారాలతో అవగాహన కల్పిద్దామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్ పుష్కర్ ఘాట్ నందు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి కె. విజయ కుమారి, జిల్లా అధికారులు, అంగన్వాడి,ఆశ, మహిళా పోలీసులు,న్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ం





## ఇండియా మొత్తం చుట్టేస్తోన్న ఐకాన్ స్టార్


పుష్ప-2 ప్రచారంలో భాగంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇండియా మొత్తం చుట్టేస్తోన్న సంగతి తెలిసిందే. బన్నీ ఎక్కడ ఈవెంట్ చేసినా? అక్కడకు అభిమానులు భారీ ఎత్తున తరలి వస్తున్నారు. బన్నీకున్న ఫ్యాన్ ఫాలోయింగ్ చూస్తే తెలుగు అభిమానులకు మతి పోతుంది. మనల్ని మించిన డైహార్డ్ అభిమానుల్లా ఉన్నారే? అంటూ మాట్లాడుకుంటున్నారు. పాట్నా, చెన్నైలో నిర్వహించిన వేడుకలకు ఏ రేంజ్ లో అభిమానులొచ్చారో తెలిసిందే. తాజాగా కొచ్చిలో కూడా ఈవెంట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా ఉన్న అభిమానులకు బన్నీ ఓ పెద్ద ప్రామిస్ చేసాడు. ఇకపై ఎక్కువ విరామం లేకుండా వరుసగా సినిమాలు చేసి అలరిస్తానన్నారు. 20 ఏళ్లగా తనపై చూపిస్తోన్న ప్రేమకు కృతజ్ఞతలు తెలిపారు. మలయాళ ప్రేక్షకులకు ఏదైనా సర్‌ప్రైజ్ ఇవ్వాలనే ఉద్దేశంతో ఓ పాట అన్ని భాషల్లోనూ మలయాళ లిరిక్స్‌తోనే ప్రారంభమయ్యేలా సిద్ధం చేసామన్నారు. ఫీలింగ్స్ అంటూ సాగే ఆ పాట ప్లే చేసారు. పుష్ప మొదటి భాగంలో పెద్దగా డాన్సు చేసే ఛాన్సు లేదని..కానీ ఆ లోటు ఈ పాటతో తీరుతుందన్నారు. మొత్తానికి మలయాళ అభిమానులపై బన్నీ ఈ రకంగా ప్రత్యేక ప్రేమను చాటుకున్నారు. బన్నీకి ఇతర భాషల నుంచి భారీగా అభిమానులు ఉన్నారు? అంటే అది కేరళ నుంచి అన్న సంగతి తెలిసిందే. అక్కడ ఆయనకు డైహార్డ్ ఫ్యాన్స్ ఉన్నారు. ఆయన పాన్ ఇండియా స్టార్ కాకముందే ఆయన సినిమాలన్నీ మలయాళంలో భారీ ఎత్తున రిలీజ్ అయ్యేవి. చాలా సినిమాలు అక్కడ మంచి విజయాలు సాధించాయి. అలా బన్నీకి అక్కడ ఫాలోయింగ్ పెరిగింది. కేరళలో ఏవైనా విపత్తులు సంబవించిన సమయంలో టాలీవుడ్ నుంచి తొలుత స్పందించేది కూడా బన్నీనే. తన నుంచి భారీ విరాళం ప్రకటిస్తుంటారు. ఇటీవల వయోనాడ్ ఘటనపై కూడా బన్నీ తన సహాయాన్ని అందించిన సంగతి తెలిసిందే.

## మోడల్ కం నటి బమ్ డిగ్గీ డిగ్గీ బమ్



కార్తీక్ ఆర్యన్ 'సోనుకే టిటుకి స్వీటీ'లో 'బమ్ డిగ్గీ డిగ్గీ బమ్' పాట యూత్‌ని కట్టి పడేసిన సంగతి తెలిసిందే. ఈ పాటలో యువ మోడల్ కం నటి సాక్షి మాలిక్ అందచందాలు కవ్వింతకు ఫిదా కానివాళ్లు లేరు. అర్మాన్ మాలిక్ 'వెహం' మ్యూజిక్ వీడియోలోను మాలిక్ ప్రతిభకు గుర్తింపు దక్కింది. ఫ్యాషన్ ఇన్‌ఫ్లుయెన్సర్‌గా ఫిట్నెస్ ఫ్రీక్ గా సాక్షికి అరుదైన రికార్డు ఉంది. సాక్షి సోషల్ మీడియాల్లో నిరంతర ఫోటోషూట్లను షేర్ చేస్తూ ట్రెండింగ్ లో ఉంది. ఈ భామ షేర్ చేసిన తాజా లుక్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. బ్లాక్ గౌన్ లో సాక్షి భంగిమలు హీటెక్కిస్తున్నాయి. ఈ గౌన్ డిజైన్ కూడా అంతే ఇంట్రెస్టింగ్ . ఎంపిక చేసిన డిజైనర్ గౌన్ థై హై ఎలివేషన్ తో అత్యంత ఆకర్షణీయంగా కనిపిస్తోంది. సాక్షి బోల్డ్ మోడల్.. నటిగా రాణిస్తోంది. మునుముందు తెలుగు చిత్రసీమలోను అవకాశాలు అందుకుంటుందేమో చూడాలి. సాక్షి మాలిక్ .. సినిమాల్లో నటిస్తూనే బ్రాండ్లకు మోడలింగ్ చేస్తోంది. టీవీ కమర్షియల్స్‌తో ఆరంభం ఆడియెన్‌కి చేరువైంది. తర్వాత సినీరంగంపై దృష్టి సారించింది. సౌత్, నార్త్ ఎక్కడైనా పెద్ద కథానాయికగా వెలిగిపోవాలని కలలు గంటోంది. ఒక్క ఛాన్స్ ప్లీజ్ అంటూ వెతికేస్తున్న ఈ భామకు ఇంకా టాలీవుడ్ గేట్స్ తెరుచుకోవాల్సి ఉంది.

## సౌత్‌ను ఫాలో అవుతున్న బాలీవుడ్ !




సౌత్‌తో కంపేర్ చేసి చూస్తే, బాలీవుడ్ లో ఉమెన్ సెంట్రిక్ సినిమాలు చాలా తక్కువనే చెప్పాలి. తెలుగు తమిళ మలయాళ భాషల్లో మహిళా ప్రధాన పాత్రలు చాలా స్ట్రాంగ్ గా ఉంటున్నాయి. టాలీవుడ్‌లో కొందరు హీరోయిన్లు ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమాలతో స్టార్ హీరోల రేంజ్ మార్కెట్ క్రియేట్ చేసుకున్నారు. అదే సమయంలో హిందీలో మాత్రం హీరోయిన్లను ఎక్కువగా గ్లామర్ రోల్స్‌కే పరిమితం చేస్తుంటారు. హీరోకి జోడీ ఉండాలి కాబట్టి ఉంది అనుకునే విధంగా కథానాయికల పాత్రలు ఉండేవి. కానీ ఈ మధ్య అక్కడ కూడా మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఇటీవల కాలంలో బాలీవుడ్ చిత్రాల్లోనూ మహిళా పాత్రలకు అధిక ప్రాధాన్యత ఉంటోంది. హిందీ ఫిలిం మేకర్స్ కూడా స్క్రీన్ మీద పవర్ ఫుల్ లేడీ క్యారెక్టర్స్‌ను క్రియేట్ చేస్తున్నారు. ఫీమేల్ ఓరియంటెడ్ మూవీస్‌తో బాక్సాఫీసు వద్ద సత్తా చాటుతున్నారు. హీరోయిన్లు సైతం అలంకార ప్రాయంగా ఉండే పాత్రలు చేయడానికి పెద్దగా ఆసక్తి కనబరచడం లేదు. ఏదైనా ప్రత్యేకత ఉంటేనే నటిస్తున్నారే తప్ప, రెగ్యులర్ గ్లామరస్ రోల్స్ చేయడం లేదు. ఎందుకంటే నార్త్ ఆడియన్స్ ఇప్పుడు పర్ఫార్మెన్స్ రోల్స్ లోనే హీరోయిన్లకు చూడటానికి ఇష్టపడుతున్నారు. హిందీ సినిమాల్లోనే కాదు, వెబ్ సిరీస్ లలోనూ మహిళల పాత్రలు బలంగా ఉంటున్నాయి. టబు, కరీనా కపూర్ ఖాన్, కృతి సనన్ ప్రధాన పాత్రలో నటించిన 'క్రూ' సినిమా బాక్సాఫీస్ వద్ద 150 కోట్లకు పైగా కలెక్షన్స్‌తో బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది.

### అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన
## పూలే జీవితం అందరికీ ఆదర్శం : సత్యానందరావు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని వాడపాలెం గ్రామంలోని కార్యాలయం వద్ద పూలే చిత్ర పటానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు,మహిళోద్ధరణకు పూలే ఎనలేని కృషి చేశారని అన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన పూలే జీవితం అందరికీ ఆదర్శమని సత్యానందరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,తస్మా బాబు,ముత్యాల బాబ్జి, యల్లమెల్లి జగన్మోహన్, బూసి భాస్కరరావు,కడలి భీమేశ్వరరావు, దాసరి సత్యనారాయణ, పెరుమాళ అన్నవరం, యెలిశెట్టి ప్రభాకర్, అంబటి సాగర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య పాఠశాలలో ఆర్ట్ అఫ్ పేరెంటింగ్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రతీ విద్యార్థికి వారి తల్లి దండ్రులు మంచి భవిష్యత్తుకు రూపకల్పన చేయాలని డా. మాకిన సతీష్ చెప్పారు. అది విద్యార్థుల తల్లిదండ్రుల చేతులలోనే ఉంటుందని తెలియజేసారు. స్థానిక ఆదిత్య పాఠశాల కామనగరువు నందు ప్రముఖ కార్పొరేట్ అకడమిక్ ట్రైనర్ మరియు సైక్రియాలజిస్ట్ డా.మాకిన సతీష్‌తో తల్లిదండ్రులకు, మరియు విద్యార్థినీ విద్యార్థులకు గత మూడు రోజులుగా ఆర్ట్ అఫ్ పేరెంటింగ్ అనే అంశంపై సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.మాకిన సతీష్ తల్లిదండ్రులు పిల్లలను పెంచడంలో ఎదుర్కొంటున్న పలు రకాల సవాళ్ళను ఎలా పరిష్కరించుకోవలనే విషయాలపై తల్లి దండ్రులకు క్షుణ్ణంగా మనసుకు హత్తుకొనే విధంగా వివరించారు. పిల్లలు ఎలక్ట్రానిక్ వస్తువులు కి పూర్తిగా అలవాటు పడిపోయారని, పిల్లలు మాట వినడం లేదని, ఆటపాటలుకి అంకితం అయిపోతున్నారని అనే అంశాలపై తల్లిదండ్రులందరికి ఆకట్టుకునేవిధంగా పరిష్కారాలను వివరించారు. ఈ కార్యక్రమం కామనగరువు బ్రాంచ్ ప్రిన్సిపాల్ రామ ప్రసాద్ అధ్యక్షతన వహించగా , వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి సుధ , గొల్లగూడెం బ్రాంచ్ ప్రిన్సిపాల్ లక్ష్మి దేవి, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి మరియు గణితావధాని సూర్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

## కొత్తపేట నియోజకవర్గం యాదవ కార్తీక వన సమారాధన




**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక రావులపాలెం మండలం పెంకులపాటి శివారు కాశీ రాజు గారి తోటలో జరిగిన కార్తీక వన సమారాధన నూతనంగా ఏర్పడిన కొత్తపేట నియోజకవర్గ శ్రీ కృష్ణ యాదవ సంఘం ప్రెసిడెంట్ గంగుల వీరబాబు మరియు నియోజకవర్గ కమిటీ, మరియు మండల ప్రెసిడెంట్ కార్యవర్గముఆధ్వర్యంలో రావులపాలెం మండలం ఆత్రేయపురం మండలం ఆలమూరు మండలం కొత్తపేట మండలం ఈ నాలుగు మండలాల యాదవ సోదర సోదరీమణులు ఐక్యతతో ఎంతో ఘనంగా నిర్వహించుకున్న కార్తీక వన సమారాధనలో పాల్గొన్న యాదవులు ఆటపాటలతో సాంస్కృతి కార్యక్రమాలతో యాదవ కులంలో ఉన్నత పదవులను అధిరోహించిన వారిని సన్మానించుకోవడం పదవ తరగతి చదివి ఎక్కువ మార్కులు సాధించిన యాదవ యువత యువకులకు బహుమతులు, షడ్రుచులతో సంప్రదాయబద్ధంగా వనభోజనాలు నిర్వహించి ఆనంద కోలాహలాలతో యువత కేరింతలతో ఎంతో దిగ్విజయంగా జరుపుకున్న కొత్తపేట నియోజకవర్గ కార్తీక వన సమారాధన. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాజమండ్రి వాస్తవ్యులు రాజమండ్రి నగర ప్రముఖ బిజెపి నాయకులునెక్కల్లు బాబురావు, పేరవరం వాస్తవ్యులు ప్రముఖ పారిశ్రామిక వేత్త రాయి శ్రీధర్, చవల జగన్నాథం ఎక్స్ సర్పంచ్ పలివెల , మరియు చావల రాజేశ్వరరావు, కోరసీక రాము, నాగళ్ళ నాగరాజు నంబూరు రమణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు కొత్తపేట నియోజకవర్గ శ్రీకృష్ణ యాదవ సంఘం ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.



## జాతీయ ఉపకార వేతన పరీక్షలు-2024 సజావుగా నిర్వహించాలి

### - జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం నవంబర్ 28: డిసెంబర్ 8వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రశాంత వాతావరణంలో జాతీయ ఉపకార వేతన పరీక్షలు-2024 సజావుగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి పరీక్షల నిర్వహణకై నియమింపబడ్డ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జాతీయ ఉపకార వేతన పరీక్షలు-2024 నిర్వహణ అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 13 పరీక్షా కేంద్రాలను మూడు రెవెన్యూ డివిజన్లలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వారు 144 సెక్షన్ ను పరీక్షా కేంద్రాల వద్ద అమలు చేయాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు పేపర్ లీకేజ్‌లకు ఆస్కారం లేకుండా తొలుతగా ప్రశ్నాపత్రాలు తరలింపు చివరిగా జవాబు పత్రాలు గమ్య స్థానాలకు చేర్చడం ప్రక్రియలను పోలీసుల భద్రత నడుమ నిర్వహించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారు ప్రాథమిక వైద్య శిబిరాలు పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని, ఏపీ ట్రాన్స్కో వారు నిరంతరా యంగా విద్యుత్ సరఫరా చేయాలని, ఏపీఎస్ఆర్టీసీ వారు విద్యార్థినీ విద్యార్థులకు రూట్లలో బస్సులు నడపాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దుర్గారావు దొర, జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాషా, ట్రాన్స్కో ఎస్సీ ఎస్.రాజబాబు, డిఐపిఆర్ఓ కె.లక్ష్మీనారాయణ జిల్లా ఉప విద్యా శాఖ అధికారి సూర్య ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

### వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారిని
## దర్శించుకోవడానికి విచ్చేసిన బిఆర్.నాయుడు

### టీటీడీ చైర్మెన్ బిఆర్.నాయుడికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుపతిగా పేరుగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోవడానికి విచ్చేసిన బి ఆర్ నాయుడు దంపతులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,కె వి సత్యనారాయణరెడ్డి, పాలూరి సత్యానందం, ముదునూరి వెంకటరాజు, కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాథం, కంఠంశెట్టి శ్రీనివాస్, ముత్యాల బాబ్జీ, యల్లమెల్లి జగన్మోహన్, వంటిపల్లి సతీష్, ఈదాల సత్తిబాబు, ఈదాల నల్లబాబు, కేతా శ్రీనివాస్, పెచ్చేటి చిన్నారావు, ఏపుగంటి వెంకటేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

### క్రీడా పోటీలను ప్రారంభించిన
## జిల్లా కలెక్టర్ అర్ మహేష్‌కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** క్రీడా స్ఫూర్తితో రాష్ట్రం యొక్క కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయిలో ఇనుమడింప జేసే విధంగా క్రీడా పోటీలలో రాణించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల నందు అంతర్ జిల్లాల స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 14 క్రీడా పోటీలను జాతీయ జెండాను ఆవి ష్కరించి క్రికెట్ బ్యాటింగ్ చేసి క్రీడా పోటీలను పండగ వాతావరణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల ద్వారా పొందిన ప్రావీణ్యాన్ని, ప్రదర్శించి పోటీలలో గెల వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు కుడిపూడి సూర్య నారాయణరావు ,జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకులు పిఎస్ సురేష్ కుమార్ విద్యాశాఖ అధికారులు వ్యాయామ ఉపాధ్యాయులు, కోచులు తదితరులు పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com